ప్రజాశక్తి
గురువారం 8 ఫిబ్రవరి 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

పెరగని కేటాయింపులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బుధవారం శాసనసభలో సమర్పించిన బడ్జెట్లో జిల్లాకు ప్రత్యేకంగా కేటాయింపులేమీ చూపలేదు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో గతేడాది కేటాయించిన నిధుల్లో చాలా వరకు ఖర్చు చేయలేదు. ప్రధానంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడం వల్ల పలు శాఖల్లో ప్రగతి చాలా తక్కువగా ఉంది. ప్రధానంగా భారీ నీటిపారుదల శాఖ, రహదారులు భవనాలు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి తదితర శాఖలో గత బడ్జెట్లో కేటాయించిన నిధులు జిల్లాకు రాకపోవడం వల్ల రహదారుల నిర్మాణానికి నిధుల పనులు పూర్తిస్థాయిలో చేపట్ట లేకపోయామని అధికార వర్గాలు తెలిపాయి. సంక్షేమ శాఖలకు కేటాయించిన ప్రజలు ఆయా పథకాలకు విడుదల చేయడం వల్ల కొంతమేరకు పేద ప్రజలకు డిబిటి ద్వారా వారి ఖాతాలో జమయ్యాయి.

కాల్వల మరమ్మతులు సకాలంలో జరగకపోవడం వల్ల గత ఖరీఫ్ సీజన్లో సాగు సాగునీరు సక్రమంగా అందక రైతులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.

▶ 2లో

ఎన్నికల బడ్జెట్

పాశం రామారావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి

ప్రజల ప్రయోజనాలు, అభ్యున్నతికి సంబంధించిన అంశాలను విస్మరించింది. ఆర్థిక మంత్రి ప్రసంగం ఎన్నికల ప్రసంగాన్ని తలపిస్తోంది. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం ఊసే లేదు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాజధాని నిర్మాణానికి సంబంధించిన అంశంపై మౌనం వహించారు. వేలాది మంది నిర్వాశితుల గురించి బడ్జెట్లో ప్రతిపాదనలు లేవు. అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు, సమగ్ర శిక్ష ఉద్యోగులకు వారి పోరాటాల సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదు. ఆర్భాటంగా ప్రకటించిన జగనన్న కాలనీల నిర్మాణానికీ నిధులు పెంచలేదు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమూ ఇవ్వలేదు. ఇది కేవలం ఎన్నికల బడ్జెట్.

చిత్తశుద్ధి లేని బడ్జెట్

గుంటూరు విజయ్‌కుమార్, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి

రాష్ట్ర అభివృద్ధి కోసం ఏమీ చేయకపోయినా అన్నీ చేసినట్లు చెప్పుకునే ఘనత వైసిపి ప్రభుత్వం సాధించింది. నిరుద్యోగం పెరిగితే నిరుద్యోగుల గురించి ఉద్యోగ కల్పన గురించి ఎక్కడ ప్రస్తావనలేదు. రూ.4 వేల కోట్లతో రోడ్లు అభివృద్ధి చేశామంటున్నారు.. మరి రోడ్లపై ఉన్న గోతులను చూసి ఆ డబ్బులు ఏమయ్యాయో సమాధానం చెప్పాలి. ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు సాగు తక్కువగా చేశారు. పంటల బీమా ఏ పంటలకు ఇస్తున్నారో అర్థం కావడం లేదు. సచివాలయ ఉద్యోగాలు తప్ప ఏ ఒక్కరికీ ఉద్యోగం కల్పించిన దాఖలాల్లేవు. 6100 పోస్టులతో నిరాశపరిచారు. ప్రధానంగా సిఎం శంకుస్థాపన చేసిన వరికపూడిశెలపై ప్రస్తావన లేకపోవడం దారుణం.

తాడేపల్లి అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఆశాలను కూర్చోబెట్టిన పోలీసులు

తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో సిఐటియు నాయకులు వెంకటేశ్వర్లు, దుర్గారావు

ఆశా వర్కర్లకు పోలీసు నోటీసులు

- చలో విజయవాడకు వెళ్లకుండా అడ్డుకునే యత్నం
- పలుచోట్ల ముందుస్తు అదుపులో సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా విలేకర్లు

ఆశా వర్కర్లు వారి సమస్యలు పరిష్కరించాలని గురువారం చలో విజయవాడకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఎపి ఆశా వర్కర్స్ యూనియన్, సిఐటియు నాయకులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. చలో విజయవాడలో పాల్గొనవద్దంటూ ఆదేశించడంతోపాటు పలువుర్ని ముందుస్తుగా నిర్బంధంలోకి తీసుకున్నారు. గుంటూరులో యూనియన్ నగర అధ్యక్షురాలు కెజియాకు ఆమె నివాసంలో నోటీసు అందజేశారు. నగర ప్రధాన కార్యదర్శి హరీషాకు అరండల్‌పేట పోలీసు స్టేషన్‌కు పిలిచి నోటీసులు ఇచ్చారు. నగర నాయకులు ప్రమీలకు లాలాపేట స్టేషన్‌లో నోటీసులు ఇచ్చారు. మరొక నాయకురాలు యేసుమేరికి నోటీసులు అందజేశారు. సిఐటియు గుంటూరు నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్‌కు ఆయన నివాసం వద్దకు వెళ్లి నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఆందోళన చేస్తున్న వారిపై నిర్బంధం ప్రయోగించటానికి రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధ, సమస్యల పరిష్కారం చూపిస్తే బాగుంటుదని అన్నారు. చలో విజయవాడ కార్యక్రమాన్ని నిలువరించేందుకు ప్రభుత్వం పోలీసుల ద్వారా బెదిరింపులకు పాల్పడటం సరికాదన్నారు. తాడేపల్లిలో సిఐటియు పట్టణ కార్యదర్శి వి.దుర్గారావు, నాయకులు

▶ 2లో

కన్నీరు పెట్టించిన నాన్నా నేనొచ్చేస్తా

వర్సిటీలో మూడ్రోజులు నాటక పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-ఎఎన్‌యు

ప్రేమ వివాహం, ఆపై కొంత కాలానికి మనస్పర్థల కారణంగా పుట్టింటికి వచ్చిన ఓ ఆడపిల్ల కథే 'నాన్న నేనొ చ్చేస్తా' నాటకం. తల్లీకూతుర్లుగా అమృతవర్షిణి, లహరి ఆ పాత్రల్లో నటించలేదు.. జీవించారు.. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ నాటక ప్రదర్శన ద్వారా సమాజానికి, నేటి యువత ఆలోచనల్లో వస్తున్న మార్పులను కళ్లకు కట్టినట్లు చూపించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ పెర్ఫార్మింగ్ అండ్ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో మూడ్రోజులపాటు నిర్వహించే కళారంగ నాటక పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు ప్రదర్శన కుటుంబ వ్యవస్థలో భార్యాభర్తల అనుబంధం, పెళ్లికి ఉన్న సంబంధాలను బలోపేతం చేసే సందేశాన్నిస్తూ సాగింది. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని కళాత్మకను వెలికి తీసేందుకు, కళా రంగాన్ని ప్రోత్సహించే క్రమంలో వర్సిటీలో థియేటర్ ఆర్ట్స్, సినిమా, టీవీ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో రెక్టార్ పి.వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.స్వరూపరాణి, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇ.శ్రీనివాసరెడ్డి, థియేటర్ ఆర్ట్స్ విభాగం డీన్ డాక్టర్ జి.అనిత, విభాగం అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.మధుబాబు, సిడిసి డిన్ కె.మధుబాబు, అధ్యాపకులు డాక్టర్ జీవి భూషణ్ పాల్గొన్నారు.

సమీక్షలో వైద్యులు, అధికారులను వివరాలు అడుగుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్

రక్తహీనత వల్లే ఎక్కువ మాతృమరణాలు

గర్భిణులతో హెల్త్‌క్లబ్‌లు ఏర్పాటు చేయండి

మాతృమరణాలపై సమీక్షలో పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాతా శిశు మరణాల నివారణకు వైద్యారోగ్య శాఖ సిబ్బంది, అధికారులు కృషి చేయాలి జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. కలెక్టరేట్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన జిల్లాస్థాయి సమీక్షకు కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. మాతృ మరణాలు సంభవించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన చంద్రాజుపాలెం, నాదెండ్ల, యడ్లపాడు, దుర్గి నుండి సిబ్బంది, ప్రైవేట్, ప్రభుత్వ గైనకాలజిస్టులతో మాట్లాడి కారణాలు అడిగారు. అధిక శాతం మాతృ మరణాలు రక్తహీనత వల్ల సంభవిస్తున్నట్లు నిర్ధారించారు. దీన్ని అధిగమించేందుకు, రక్తంలో హిమోగ్లోబిన్ శాతాన్ని

▶ 2లో

ధాన్యం, బియ్యం నిల్వల నమోదు తప్పనిసరి

రైల్‌మిల్లర్లకు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశం

2 లో

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, జెవివి నాయకులు

17, 18 తేదీల్లో గుంటూరు బాలోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

పిల్లల్లో విద్యతోపాటు, వారి అభిరుచులను, ఆసక్తులను, సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు గుంటూరు బాలోత్సవం ఈనెల 17, 18 తేదీల్లో గుంటూరు నగరంలోని హిందూ కాలేజీలో నిర్వహిస్తున్నట్లు బాలోత్సవం అధ్యక్షులు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. బుధవారం స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో బాలోత్సవం బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, పిల్లలను ప్రోత్సహించి, బాలోత్సవం జయప్రదం చేయాలని కోరారు. బాలోత్సవం కన్వీనర్లు ఎం.బోసుబాబు, కెవిఎస్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఈ బాలోత్సవంలో 25 రకాల అంశాలపై జూనియర్, సీనియర్స్ కేటగిరీలో పోటీలు జరుగుతాయన్నారు. బాలోత్సవం ప్రధాన కార్యదర్శి బి.ప్రసాద్ మాట్లాడుతూ పూర్తి వివరాలు అన్ని పాఠశాలలకూ పంపిస్తామని, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇస్తామని, గెలుపొందిన వారికి బహుమతులు ఉంటాయని చెప్పారు. బ్రోచర్ ఆవిష్కరణలో చావా శ్రీనివాస్, టి.జాన్‌బాబు, జి.వెంకటరావు, పి.వి.మల్లేశ్వరరావు, వెంకటరెడ్డి, కె.శ్రీదేవి, ఎస్.ఎం.సుభానీ, ఎం.ఉదయభాస్కర్ పాల్గొన్నారు.

పెరగని కేటాయింపులు

(మొదటి పేజీ తరువాయి)

కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఆర్అండ్ బి పంచాయతీరాజ్ శాఖలకు నిధుల కేటాయింపు ఈ ఏడాది కూడా పెరగలేదు. జలవనరుల శాఖ, సంక్షేమ శాఖలకు కూడా నిధుల కేటాయింపు గణనీయంగా తగ్గించినట్లు బడ్జెట్ అంచనాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. ప్రధానంగా డెల్టాలో కాల్వలు మరమ్మతులు, డ్రెయినేజీ పనులు చేపట్టేందుకు ఇప్పటి వరకు నిధులు కేటాయించలేదు. గుంటూరు ఛానల్ పొడిగింపు, విస్తరణ పనులు ఎప్పటికి ప్రారంభమవుతాయన్నది స్పష్టత రాలేదు. వరికపుడిసెల ఎత్తిపోతలకు శంకుస్థాపన చేసినా ఇంతవరకు నిధులు కేటాయించలేదు.

అప్పులు చేసి పంచమే పేదరిక నిర్మూలనా?

టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ

రూ.4.25 లక్షల కోట్ల నగదు బదిలీతో పేదరికం తొలగించామని ఆర్థికమంత్రి ప్రకటించడం వింతగా ఉంది. అప్పులు చేసి డబ్బులు పంచితే, అది పేదరిక నిర్మూలన ఎలా అవుతుంది? రాష్ట్రం రూ.12 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోతే తమ హయాంలోనే తక్కువ అప్పులు చేసినట్లు చెప్పుకోవడం విడ్డూరం. పేదరికం తగ్గితే ఐదేళ్లలో ఉపాధి లేక 21 వేల మంది యువకులు, 4 వేల మంది రైతులు, రైతు కూలీలు, 200 మంది భవన నిర్మాణ కార్మికులు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారు? విభజన సమస్యలు పరిష్కరించామనడం సిగ్గుచేటు. ఉద్యోగులకు ఫిట్‌మెంట్ 43 శాతం నుంచి 17 శాతంకు తగ్గింది. కార్మికుల నిజవేతనాలు తగ్గాయి. వైసిపి పాలనలో సాగు భూమి 1.19 కోట్ల ఎకరాల నుండి 88 లక్షల ఎకరాలకు తగ్గింది. వీటిని దాచిపెట్టి ఆత్మస్తుతి, పరనిందలా బడ్జెట్ ప్రసంగం సాగింది.

రక్తహీనత వల్లే ఎక్కువ మాతృమరణాలు

(మొదటి పేజీ తరువాయి)

పెంచేచేందుకు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లలో గర్భిణులతో హెల్త్ క్లబ్లను ఏర్పాటు చేయాలని, పోషకాహారం, యోగా, వ్యాయామం చేయించడంతోపాటు ఉదయం, సాయంత్రం వేళల్లో వారికి అవగాహన కల్పించాలని సూచించారు. మాతృ మరణాలు సంభవించిన గర్భిణుల ఎంసిహెచ్ కార్డులను పరిశీలించారు. సమీక్షలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి, డిఎఒ డాక్టర్ బి.గీతాంజలి, గైనకాలజిస్ట్ మంత్రు నాయక్, డిసిహెచ్ఎస్ డాక్టర్ బివి.రంగారావు, వైద్యులు సింధూజ, ఎస్.వసంత రాయ, వెంకట్రావు, కెవి.లక్ష్మీకుమారి, శిరీష్, బుచ్చిబాబు, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఉమారాణి పాల్గొన్నారు.

'రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వైసిపి'

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులను ఎక్కడికక్కడ నిర్బంధించారని, కొందరు సర్పంచులను పోలీసులు నిర్ధాక్షణ్యంగా కొట్టడంతో గాయాలపాలై, రక్తం కారుతున్నా పోలీసులు అక్రమంగా నిర్బంధించారని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందర్రావు యాదవ్ మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేస్తేనే మళ్లీ రాష్ట్రం అభివద్ధి పథంలో నడుస్తుందని లేకపోతే అందరూ వలసలు పోవాల్సిందే అని అన్నారు. ఈ మేరకు మంగళగిరిలో బుధవారం అంబేద్కర్ సెంటర్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం సర్పంచ్ హక్కులను కాలరాస్తుందని, ఆ అధికారం మీకు ఎవరు ఇచ్చారని, ఎంతోమంది సర్పంచులు ప్రజల చేత ఎన్నుకోబడి ఉన్నటువంటి సర్పంచులు గ్రామాభివద్ధి కోసం సొంత నిధులే కాకుండా అప్పులు తీసుకువచ్చి గ్రామానికి అభివద్ధి కి తోడ్పాటు అందించారని అన్నారు. పంచాయతీకి రావలసిన నిధులను పూర్తిగా వైసిపి ప్రభుత్వం తీసుకొని మీకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేము, డబ్బులు లేవనటం సిగ్గుమాలిన చర్య అని సర్పంచులు చాలామంది కూడా ఆత్మహత్యలు చేసుకుని అనేకమంది సర్పంచులు అప్పుల పాలై మా పంచాయతీలు మాకు ఇవ్వండి. అని వేడుకొన్న. వైసిపి ప్రభుత్వం కనికరం లేకుండా వారికి రావాల్సిన నిధులను కూడా చెల్లించకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తుంది. వైసిపి ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని అన్నారు.

ధాన్యం, బియ్యం నిల్వల నమోదు తప్పనిసరి

రైల్‌మిల్లర్లకు పల్నాడు జిల్లా జెసి ఆదేశం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ధాన్యం, బియ్యం వ్యాపారులు, రిటైలర్లు, చిల్లర వ్యాపారులు, పెద్ద రిటైర్లు, ప్రొడ్యూసర్లు, మిల్లర్లు తమ వద్ద ఉన్న స్టాకు వివరాలను ప్రభుత్వ వెబ్ పోర్టల్ తప్పనిసరిగా నమోదు చేయాలని రైస్ మిల్లర్స్ యాజమానులను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ ఆదేశించారు. పల్నాడు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పూజిత రైస్‌మిల్స్ అధినేత ఊరా భాస్కరరావు, మిల్లర్లు, హోల్‌సేల్ డీలర్లతో జెసి బుధవారం సమావేశమయ్యారు. బియ్యం, నూకలు, ముడి బియ్యం, పారా బాయిల్ రైస్, బాస్మతి బియ్యం నిల్వలు వివరాలను ప్రతి శుక్రవారం సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయాలని చెప్పారు. రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించి వాటిని రీ పాలిష్ చేసి అమ్ముతున్నట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పటిష్ట నిఘా చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరా అధికారిని ఎస్.పద్మశ్రీ పాల్గొన్నారు.

ఢిల్లీలో చంద్రబాబును కలిసిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు బుధవారం రాత్రి ఢిల్లీలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును కలిశారు. ఎంపీ గల్లా జయదేవ్ నివాసంలో బస చేసిన చంద్రబాబు నాయుడుతో ఆయన కొద్దిసేపు మాట్లాడారు. టిడిపిలో చేరేందుకు ఆసక్తి చూపుతున్న లావు శ్రీ కృష్ణదేవరాయలు మరోసారి నరసరావుపేట లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. టిడిపిలో చేరేందుకు ముహూర్తం ఖరారు చేసుకుందుకు చంద్రబాబుతో చర్చించారని ప్రచారమవుతోంది.

గుంటూరులో కెజియాకు నోటీసు ఇస్తున్న పోలీసులు, హరీషాకు అరండల్‌పేట స్టేషన్‌లో నోటీసులు ఇస్తున్న పోలీసులు, చిలకలూరిపేటలో నోటీసు అందుకుంటున్న సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు, మంగళగిరిలో సిఐటియు నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, వై.కమలాకర్‌కు నోటీసు ఇస్తున్న పోలీసులు

ఆశా వర్కర్లకు పోలీసు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

బి.వెంకటేశ్వర్లును ఎస్ఐ రమేష్ అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. 24 గంటలకు ముందే అరెస్టులకు పూనుకోవడం అప్రజాస్వామికమని నాయకులు ఖండించారు. తాము వేరే పనుల్లో ఉన్నా ఈ విధంగా అరెస్టులకు పూనుకోవడం సరికాదన్నారు. ఇదిలా ఉండగా స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్‌కు పోలీసులు వెళ్లి ఆశాలను దిగ్బంధించేంత పని చేశారు. చలో విజయవాడకు వెళ్లవద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీసులకు, ఆశాలకు వాగ్వివాదం చోటుచేసుకుంది. పోలీసులు తమ ఎదురుగా కూర్చుని మీ విధులు మీరు చేసుకోండి.. అంటే ఎలా చేస్తామని ఆశ వర్కర్లు కె.లక్ష్మి, వి.రేణుక, కన్యాజ్యోతి, మరియకుమారి, దేవి, విజయలక్ష్మి, కరుణ వారిని ప్రశ్నించారు. మంగళగిరిలో సిఐటియు నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, వై.కమలాకర్‌కు పట్టణ ఎస్ఐ షేక్ బాజీబాబు నోటీసులు అందజేశారు. చిలకలూరిపేటలో సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లుతోపాటు సుమారు 30 మందికి నోటీసులు ఇచ్చారు.

అట్టహాసంగా ప్రారంభమైన నెహ్రూ నికేతన్ స్వర్ణోత్సవాలు

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బోస్ రోడ్డు లోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ స్వర్ణోత్సవ వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీ కాంత్ దాసరి అధ్యక్షతన జరిగిన వేడుకలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నెహ్రూ నికేతన్ విద్యాసంస్థలు స్వర్ణోత్సవాలు జరుపుకోవడం ఎంతో శుభ పరిణామం అన్నారు. విద్యా వ్యవస్థలో మారుతున్న పాఠ్యప్రణాళికలకు అనుగుణంగా విద్యను అందిస్తూ పట్టణ, పరిసర ప్రాంత ప్రజల మన్ననలను అందుకున్నారన్నారని కొనియాడారు. ఎంతో అంకితభావంతో విద్యాసంస్థలు ఏర్పాటుచేసిన దాసరి ప్రకాశరావు దంపతులను, అలాగే వాటిని సమర్థవంతంగా నిర్వహిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. దళిత సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గుజ్జర్లమూడి కపాచారి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అంకితభావంతో కషి చేయడమే విద్యాసంస్థల అభివద్ధికి బాటలు వేసింది అన్నారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులోను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతాకాంత్ పర్యవేక్షణలో విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల జానపద నత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ముగిసిన కృష్ణ యజుర్వేద పారాయణ పోస్టు మౌఖిక పరీక్ష

ప్రజాశక్తి - తెనాలి

కృష్ణ యజుర్వేద పారాయణ పోస్టుకు సంబంధించి మౌఖిక పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పెదకాకాని దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో ఖాళీగా ఉన్న పోస్టు కు బుధవారం ఆలయం ప్రాంగణంలో పరీక్ష నిర్వహించారు. పరీక్షకు 43 మంది అభ్యర్థులు హాజరైనట్టు ఆలయ సహాయక కమిషనర్ ఎన్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఫలితాలను కమిషనర్ వెల్లడిస్తారన్నారు. పరీక్ష నిర్వహణకు దేవాదాయశాఖ కమీషనర్ నియమించిన నెల్లూరు రాజరాజేశ్వరి దేవస్థానం వేద పండితులు ఎం.వెంకటరామకష్ణశర్మ, శ్రీకాళహస్తి కాళహస్తీశ్వర దేవస్థానం వేద పండితులు కె.త్రినాధ కల్యాణచందు, దేవాదాయశాఖ అదనపు కమీషనర్ టి.చంద్ర కుమార్, ప్రాంతీయ సంయుక్త కమిషనర్ సత్యనారాయణమూర్తి పరీక్ష జరిపించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

షర్మిలకు ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

రాజన్న రాజ్యం ఏర్పాటు కాంగ్రెస్‌తోనే సాధ్యమంటూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.యస్ షర్మిలా చేపట్టిన రాష్ట్ర పర్యటన బుధవారం బాపట్లలో ఏర్పాటు చేసిన భారీ రోడ్ షో మరియు బహిరంగ సభకు వెళ్తూ షర్మిల పొన్నూరులో ఆగారు. పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జక్కా రవీంద్రనాథ్ నేతృత్వంలోని నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు భారీ ఆమెకు స్వాగతం పలికాయి. మాజీ పిసిసి అధ్యక్షులు రఘువీరారెడ్డి ద్వారా జక్కా రవీంద్రనాథ్ షర్మిలకు 'అభయ హస్తాలు' మెమెంటోతోపాటు పొన్నూరు నేతన్నలు ప్రత్యేకంగా నేసిన ఖాదీ చీరను అందజేశారు. కార్యక్రమంలో పొన్నూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలికొండ రవిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిశెట్టి సాంబయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కూరపాటి సతీష్, చేబ్రోలు పెదకాకాని మండలాధ్యక్షులు మండలనేని కోటయ్య, కంతేటి ఎలమంద పాల్గొన్నారు.



ఆలపాటి పెళ్ళికానుక అందజేత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి మండలం కఠెవరం గ్రామానికి చెందిన శిఖా సాంబశివరావు, రోజా దంపతుల కుమార్తె సూజన్ వివాహం సందర్భంగా బుధవారం ఉంగరాన్ని బహుకరించారు. ఆలపాటి పంపిన పెళ్లి కానుకతో పాటు చీర, సారేలు సంప్రదాయంగా పార్టీ వర్గాలు అందించారు.

ప్రకటన

మహారాజశ్రీ కైకలూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో (ఏలూరు జిల్లా)

H.M.O.P.No.67/2022

బిట్వీన్:
గోగుల శిరిష ...పిటీషనర్
మరియు
గోగుల శ్రీనివాసరెడ్డి ...రెస్పాండెంట్
టు
రెస్పాండెంట్ : గోగుల శ్రీనివాసరెడ్డి, సన్ఆఫ్ : శివారెడ్డి, హిందూ, వయస్సు 35 సం॥లు, ప్రోపర్టీస్, అడ్రస్: సౌపాడు గ్రామం, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు పిటీషనరు దాఖలు చేసిన హెచ్.ఎమ్.ఒ.పిలో రెస్పాండెంట్ అయిన మీకు హెచ్.ఎమ్.ఒ.పి నోటీసులు (సమన్లు) శ్రీకోర్టు వారి ఉత్తర్వులు మేరకు ఎన్ని పర్యాయములు మీకు కోర్టు ద్వారా మరియు పోస్టల్ సర్వీస్ ద్వారా పంపియున్నను మీరు ఉద్దేశ్యపర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు **ది.21.02.2024వ తేదీన ఉదయం గం.10.30 ని॥లకు** పైకోర్టులో స్వయంగా గాని లేదా మీ తరుపు న్యాయవాది ద్వారా గాని మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీకోర్టు వారు మీ పరోక్షమందు విచారించి తీర్మానించగలరు.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

అడ్డగర్ల రాంబాబు, న్యాయవాది
కైకలూరు, ఏలూరు జిల్లా.
సెల్: 9866045502

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT GUNTUR
Dispute. No. 30 of 2022

Between:
M/s. KAPIL CHITS (KOSTA) PVT. LTD., Guntur, rep. By its Legal Officer, ...Disputant
A N D
Manchala Ajay Babu & OTHERS ...Opponents
To
OPP 2 : Gajula Manikyala Rao, S/o Nagendra Swamy, aged about 40 years, W/as Senior Auditor, ID NO.APHYA3011380,The Principal Accountant General,(E &RSA),. Hyderabad. R/o D.no:25-16-106, Near Old Check Post, Chuttugunta, Guntur.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 05-03-2024.

Hence, you are hereby informed to appear before this court on 05-03-2024 at 2.00 P.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
K.VENKAT REDDY,
ADVOCATE, GUNTUR.
Mobile: 9346983822

In The Court of The Honourable Addl.Senior Civil Judge Narasaraopet
IA:577/2023 in IA:275/2019 in O.S:52/2019

బిట్వీన్:
చేపూరి సురేష్ బాబు ...పిటీషనర్/వాది
మరియు
జవ్వాజి బాలాజి గణేష్ మరియు అనదర్ ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
టు:
R2: జవ్వాజి వెంకట నాగ సత్యనారాయణ, తండ్రి ఏడుకొండలు, వయస్సు 40 సం॥, డోర్ నెం: 16-1-263, మల్లమ్మ సెంటర్, నరసరావుపేట టౌన్, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.

పై నంబరు దావానందు వాది చేపూరి సురేష్ బాబు ప్రతివాది అయిన జవ్వాజి వెంకట నాగ సత్యనారాయణకు శ్రీ కోర్టు వారు ఎన్నిపర్యాయములు సమన్లు జారీ చేసిన తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పబ్లికేషన్ ద్వారా ప్రతివాదికి తెలియజేయటమైనది. వాయిదా 22-02-2024 తేదీన ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు కాని మీ తరపు న్యాయవాది కాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయటమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో
వాయిదా తేది:ది.22-02-2024

ఇట్లు
కె.ఆనంద కోదండరావు,
పిటీషనరు తరపు న్యాయవాది,
గుంటూరు, సెల్ నెం.9440328241

In The Court of The Honourable Addl.Senior Civil Judge Narasaraopet
IA:576/2023 in O.S:52/2019

బిట్వీన్:
చేపూరి సురేష్ బాబు ...పిటీషనర్/వాది
మరియు
జవ్వాజి బాలాజి గణేష్ మరియు అనదర్ ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
టు: జవ్వాజి వెంకట నాగ సత్యనారాయణ, తండ్రి ఏడుకొండలు, వయస్సు 40 సం॥, డోర్ నెం: 16-1-263, మల్లమ్మ సెంటర్, నరసరావుపేట టౌన్, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.

పై నంబరు దావానందు వాది చేపూరి సురేష్ బాబు ప్రతివాది అయిన జవ్వాజి వెంకట నాగ సత్యనారాయణకు శ్రీ కోర్టు వారు ఎన్నిపర్యాయములు సమన్లు జారీ చేసిన తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పబ్లికేషన్ ద్వారా ప్రతివాదికి తెలియజేయటమైనది. వాయిదా 22-02-2024 తేదీన ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు కాని మీ తరపు న్యాయవాది కాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయటమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో
వాయిదా తేది:ది.22-02-2024

ఇట్లు
కె.ఆనంద కోదండరావు,
పిటీషనరు తరపు న్యాయవాది,
గుంటూరు, సెల్ నెం.9440328241

THE HONOURABLE COURT OF THE A.P.Co-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA
O.P 17/2022

Between:
The Kakateeya Mutually Aided Thrift & Credit Co-Operative Society Limited Rep by its General Manager, Kothapet, Tenali. ...Petitioner
And
Devireddy Yedukondalu ...Respondent
To
Devireddy Yedukondalu, S/o Chenchayya, aged about 51 years, D.No.1-99, Near Post office, Sangam Jagarlamudi, Tenali, Guntur District.

పై దావాలో మీరు రెస్పాండెంట్‌గా ఉన్నారు. మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన సదరు దావాలో మీ హాజరు నిమిత్తం ది.04-03-2024 న వాయిదా వున్నదని తెలియజేయటం అయినది. ఆ రోజున మీరు ఉదయం 10-30 గం.లకు పై కోర్టునందు హాజరయి మీ సంజాయిషి తెలియజేయగలరు. లేని పక్షంలో సదరు దావాను మీ పరోక్షంగా తీర్మానం జరుగునని తెలియజేయటం అయినది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:04-03-2024

సి.హెచ్.భాను ప్రసాద్,
సి.హెచ్.శ్రీదేవి,
అడ్వకేట్స్,
గుణదల, విజయవాడ,
సెల్ నెం.9391451446, 9533137799

In The Court of The Honourable Addl.Senior Civil Judge Narasaraopet
IA:575/2023 in IA:311/2019 in O.S:56/2019

బిట్వీన్:
చేపూరి లక్ష్మి కోటేశ్వరరావు ...పిటీషనర్/వాది
మరియు
జవ్వాజి వెంకట నాగ సత్యనారాయణ ...రెస్పాండెంట్/ప్రతివాది
టు:
R2: జవ్వాజి వెంకట నాగ సత్యనారాయణ, తండ్రి ఏడుకొండలు, వయస్సు 40 సం॥, డోర్ నెం: 16-1-263, మల్లమ్మ సెంటర్, నరసరావుపేట టౌన్, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.

పై నంబరు దావానందు వాది చేపూరి లక్ష్మి కోటేశ్వరరావు ప్రతివాది అయిన జవ్వాజి వెంకట నాగ సత్యనారాయణకు శ్రీ కోర్టు వారు ఎన్నిపర్యాయములు సమన్లు జారీ చేసిన తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పబ్లికేషన్ ద్వారా ప్రతివాదికి తెలియజేయటమైనది. వాయిదా 22-02-2024 తేదీన ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు కాని మీ తరపు న్యాయవాది కాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయటమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో
వాయిదా తేది:ది.22-02-2024

ఇట్లు
కె.ఆనంద కోదండరావు,
పిటీషనరు తరపు న్యాయవాది,
గుంటూరు, సెల్ నెం.9440328241

In The Court of The Honourable Addl.Senior Civil Judge Narasaraopet
IA:574/2023 in O.S:56/2019

బిట్వీన్:
చేపూరి లక్ష్మి కోటేశ్వరరావు ...పిటీషనర్/వాది
మరియు
జవ్వాజి వెంకట నాగ సత్యనారాయణ ...రెస్పాండెంట్/ప్రతివాది
టు: జవ్వాజి వెంకట నాగ సత్యనారాయణ, తండ్రి ఏడుకొండలు, వయస్సు 40 సం॥, డోర్ నెం: 16-1-263, మల్లమ్మ సెంటర్, నరసరావుపేట టౌన్, నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.

పై నంబరు దావానందు వాది చేపూరి సురేష్ బాబు ప్రతివాది అయిన జవ్వాజి వెంకట నాగ సత్యనారాయణకు శ్రీ కోర్టు వారు ఎన్నిపర్యాయములు సమన్లు జారీ చేసిన తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పబ్లికేషన్ ద్వారా ప్రతివాదికి తెలియజేయటమైనది. వాయిదా 22-02-2024 తేదీన ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు కాని మీ తరపు న్యాయవాది కాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయటమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో
వాయిదా తేది:ది.22-02-2024

ఇట్లు
కె.ఆనంద కోదండరావు,
పిటీషనరు తరపు న్యాయవాది,
గుంటూరు, సెల్ నెం.9440328241

యువకుడు మృతి

ప్రజాశక్తి- వినుకొండ

మండలంలోని పిట్టంబండ గ్రామం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. మం డలంలోని ఉమ్మడివరానికి చెందిన విడతల చంద్రశేఖర్ (20) వినుకొండ నుండి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతుండగా వినుకొండ వైపు వస్తున్న టిప్పర్ ఢీ కొనడంతో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు సహా యంతో క్షతగాత్రున్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెం దినట్లు వైద్యులు తెలిపారు. వినుకొండ పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆహార సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి -కారంపూడి: ఆహార సంరక్షణపై,నైపుణ్యం కలిగిన ఫుడ్ ప్రాసెసింగ్ ట్రేడ్‌పై స్థానిక బ్రహ్మనాయుడు జెడ్‌పి పాఠశాల విద్యార్థులకు దుర్గా స్వీట్స్, బేకరీ లో బుధవారం అవగాహన కల్పించారు.

దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా, పెదనందిపాడు మండలం, పెదనందిపాడు గ్రామ నివాసి, అరవపల్లి రామసుబ్బారావు తండ్రి : యానాదయ్య గారికి చెందిన గుంటూరుజిల్లా, గోరంట్ల గ్రామంలోని డి.నెం. 4765/1996, సర్వే నెంబర్ 172, ప్లాట్ నెం. 1031లో 240 గజాల స్థల దస్తావేజులు, పెదనందిపాడు నుండి అన్నవరం ద్విచక్రవాహనంపై వెళుచుండగా పోయినవి. దొరికిన వారు ఈ క్రింది ఫోన్‌కు తెలుపగలరు. నెం. : **9849703738**

ప్రకటన
మహారాజశ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
HMOP No. 145/22

బిట్వీన్ :
శాఖమూరి సుమన్, S/o హర్షవర్ధన్‌రావు, హిందూ 37 సం॥లు, R/o. కస్తానుపాలెం గ్రామం, H/o పెదప్రోలు, మోపిదేవి మండలం, కృష్ణాజిల్లా. .... పిటీషనర్
అండ్
జంపని @ శాఖమూరి లక్ష్మి బాల సరస్వతి @ లక్ష్మి W/o శాఖమూరి సుమన్ D/o సాంబశివరావు, హిందూ, 32 సం॥లు, R/o సరస్వతి నిలయం, ఫ్లాట్ నెం. 301, సార్లనగర్, సుతారబాద్, తెనాలి టౌన్, గుంటూరుజిల్లా ... రెస్పాండెంట్

పై నెంబరు **HMOP** పై కోర్టువారి నుండి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు పుచ్చుకోక పోవటం చేత ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని పై కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. 15-2-2024వ తేదీకి వాయిదా వేసినారు. కావున మీరు ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టుఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

మత్తి వెంకటేశ్వరరావు, ఎం.ఎ., బి.ఎల్.,
పిటీషనరు తరపు న్యాయవాది
అవనిగడ్డ.

చిలకలూరిపేట పురపాలక సంఘం

Roc.No. 370/Works/2022/E1 **Date :07-02-2024**

E-Procurement Notice

I. 1. Number of Works : 56 (Recall) **2. Estimate Contract Value : 21715380/-**

3. Name of Work :- Construction of Roads, Culverts, drain and Arch and supply and delivery of Silaphalakam in various places Chilakaluripet Municipality under GGMP and General Funds.

4. Bid Document Download Start Date : 07-02-2024 11.00 AM
5. Bid Document Download End Date : 14-02-2024 4.00 PM
6. Bid Submission Closing Date : 14-02-2024 4.30 PM

7. Name and address of the office : **Commissioner**
Chilakaluripet Municipality,
Phone : 08647 - 253994, 9849906585
for other detaisl Visit : https://tender.apeprocurement.gov.in

స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ చిలకలూరిపేట

Sd/- Commissioner,
Chilakaluripet Municipality.

టెండరు ప్రకటన

పల్నాడుజిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామంలో గల శ్రీ సోమేశ్వర మరియు వీరభద్రస్వామి వారి దేవస్థానమునకు చెందిన ఈ దిగువ తెలిపిన సత్రాల పనులకు గాను రిజిష్టరు కాంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనులకు గాను టెండరు షెడ్యూల్సును ది. 08-02-2024 నుండి ది. 22-02-2024 సాయంత్రం గం. 3-00 లు వరకు మా కార్యాలయము నందు పొందవచ్చును. టెండరు దరఖాస్తుతో పాటు టెండరు ధరావత్తు డి.డి. గాని నగదు గాని చెల్లించి రశీదును జతపరచవలెను. పూర్తి చేసిన టెండర్లు ది. 22-02-2024 సాయంత్రం 4-00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం గం. 5-00లు కు సీల్డు టెండర్లను కార్యనిర్వహణాధికారి వారిచే తెరువబడును. పూర్తి వివరముల కొరకు దేవస్థానము కార్యాలయము పనిదినములలో సంప్రదించగలరు.

పనిపేరు	అంచనా విలువ	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూలు ఖరీదు	పని పూర్తిచేయుకాలము
1) బుల్లెమ్మ ధర్మసత్రం బ్యాలెన్స్ వర్క్	రూ.10,00,000/-	రూ.10,000/-	రూ.1000/-	5 నెలలు
2) దేవస్థానం సౌత్‌సైడ్ గ్రౌండ్‌లెవలింగ్, చెరువు కట్టలు బలోపేతం చేయుట	రూ.10,00,000/-	రూ.10,000/-	రూ.1000/-	5 నెలలు

ఇట్లు
సం/- కార్యనిర్వహణాధికారి / వ్యవస్థాపక ధర్మకర్త

ఎన్నికల ప్రకటన

విషయము: ది గుంటూరు పోస్టల్ & బి.యస్.యన్.యల్. ఎంప్లాయీస్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ త్రిఫ్టు & క్రెడిట్ సొసైటి లిమిటెడ్, గుంటూరు - 7
REGN No. AMC / GNT / DCO / 2014 / 3431

సూచిక: పాలకవర్గ సమావేశ తీర్మానం నెంబరు - 6/a ది. 02-01-2024, ప్రకారము సంఘము యొక్క పాలకవర్గమునకు ఎన్నికలు నిర్వహించుటకు నన్ను ఎన్నికల అధికారిగా నియమించినారు.

ఎన్నికల కార్యక్రమము ఈ క్రింది విధముగా వుంటుంది:

1. సంఘం పేరు, కార్యాలయ చిరునామా : ది గుంటూరు పోస్టల్ & బి.యస్.యన్.యల్. ఎంప్లాయీస్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ త్రిఫ్టు & క్రెడిట్‌సొసైటి లిమిటెడ్, గుంటూరు-7
D.No. 4-1-33/A, 4th Lane, Lakshmipuram, Opp: Kamalesh, Grand Apartment, Guntur-7, Ph: 0863-2221000

2. ఎన్నిక విధానము : రహస్య బ్యాలెట్

3. మొత్తము ఎన్నిక జరుగు స్థానములు : ఇద్దరు (2) పాలకవర్గ సభ్యుల ఎన్నిక కొరకు (ఐదు సంవత్సరముల కాలపరిమితికి)

4. కమిటి సభ్యుల ఎన్నిక కొరకు : ఏమియూ లేవు
నియోజకవర్గ విభజన మరియు రిజర్వేషన్‌లు అందరిలో నుండి అందరిచేత

5. ఎన్నిక జరుగు ప్రదేశము, సమయము, తేది : తేది :25-02-2024 (ఆదివారం) సమయం ఉదయం. 08-00 గం॥నుండి, మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు సంఘ కార్యాలయము, గుంటూరు - 7 నందు

నామినేషన్లకు చెల్లించవలసిన రుసుము వివరములు :

షెడ్యూలు కులములు - రూ. 100/-, షెడ్యూలు తెగలు - రూ. 100/-, వెనుకబడిన తరగతులు - రూ. 200/- (సంబంధిత కుల ధృవీకరణ పత్రము సమర్పించిన వారికి మాత్రమే ఈ ఫీజులు వర్తించును), ఇతరులు - రూ 400/-

6. నామినేషన్ల స్వీకరణ తేది, సమయము, ప్రదేశము : తేది: 14-02-2024 సమయం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00గం॥వరకు, సంఘ కార్యాలయము నందు

7. నామినేషన్ల పరిశీలన తేది, సమయము, ప్రదేశము : తేది: 14-02-2024 మధ్యాహ్నం 2.00 గం॥ నుండి 3.00 గం॥ల వరకు సంఘ కార్యాలయము నందు.

8. సక్రమముగా యున్న నామినేషన్లు జాబితా విడుదల తేది, సమయము, ప్రదేశము : నామినేషన్ల పరిశీలన అనంతరము ది. 14-02-2024 సాయంత్రం 4.00 గం॥లకు సంఘ కార్యాలయము నందు.

9. నామినేషన్ల ఉపసంహరణ తేది, సమయము, ప్రదేశము : ది. 15-02-2024 ఉదయం 10-00 గం॥ల నుండి మధ్యాహ్నం 1.00 గం॥ వరకు, సంఘ కార్యాలయము నందు.

10. అంతిమంగా పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రచురించు తేది, సమయము, ప్రదేశము : ది. 15-02-2024 సాయంత్రం 3.00 గం॥లకు సంఘ కార్యాలయము నందు.

11. ఎన్నిక కాబడవలసిన సీట్ల సంఖ్యను అంతిమముగా పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య మించనియెడల వారు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినట్టు ప్రకటన చేయు తేది, సమయము, ప్రదేశము : ది. 15-02-2024 సాయంత్రం 4.00 గం॥లకు సంఘ కార్యాలయము నందు.

12. అభ్యర్థులకు ఎన్నికల చిహ్నములను కేటాయించు తేది, సమయము, ప్రదేశము : ది. 15-02-2024 సాయంత్రము గం. 4.30 ని॥లకు సంఘ కార్యాలయము నందు.

13. ఓటింగ్ జరుగు తేది, సమయము, ప్రదేశము (పోటీ అనివార్యము అయినపుడు) : ది. 25-02-2024 ఆదివారం ఉదయము 8-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు, సంఘ కార్యాలయము నందు.(పోలింగ్‌కు హాజరు అగు ఓటర్లు తమ ఓటుని వినియోగించుకొనుటకు తప్పనిసరిగా తగిన ఫోటో గుర్తింపు కార్డును (సంబంధితశాఖ అధికారిచే ధృవీకరించబడినవి) తమ వెంటతెచ్చుకొనవలెను.

14. ఓట్లు లెక్కింపు తేది, సమయము, ప్రదేశము : ది. 25-02-2024న పోలింగ్ పూర్తి అయిన వెంటనే సంఘ కార్యాలయము.

15. ఎన్నికల ఫలితములు ప్రకటించు తేది, సమయము, ప్రదేశము : ది. 25-02-2024న ఓట్ల లెక్కింపు పూర్తి అయిన వెంటనే, సంఘ కార్యాలయము, గుంటూరు.

16. ది. 25-02-2024 ఆదివారం సా॥ 6 గం.లనుండి సంఘ కార్యాలయము నందు గెలిచిన అభ్యర్థులచే పరోక్ష ఎన్నిక పద్ధతి ద్వారా ఛైర్మన్, వైస్-ఛైర్మన్, సెక్రటరీ, ట్రెజరర్‌ల ఎన్నిక జరుగును.
భర్తీ కాని స్థానములకు మరియు ఖాళీ అగు స్థానములకు కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక జరుగును.

గమనిక: సంఘ నోటీసు బోర్డులో ఉంచబడిన ఓటింగ్‌కు అర్హత గల ఓటర్ల జాబితాను సభ్యులు పరిశీలించుకొనవచ్చును.

గుంటూరు
తేది: **08-02-2024**

చాగంటి రఘురామిరెడ్డి
ఎన్నికల అధికారి

అభివాదం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు, నాయకులు

వెట్టి చాకిరీ.. సరిగా దక్కని వేతనం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవి సమర్ధవంతంగా అమలయ్యేలా వెట్టిచాకిరి చేస్తున్న తమకు సరైన వేతనాలు లేవని మెప్మా రిసోర్స్ పర్సన్లు (ఆర్‌పి)లు వాపోయారు. స్థానిక పండరిపురంలోని సిఐటియు కార్యాలయంలో పట్టణంలోని రిసోర్స్ పర్సన్ల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రిసోర్స్ పర్సన్లు మాట్లాడుతూ గౌరవవేతనం పేరుతో ఇస్తున్న డబ్బులు ఖాతాల్లో ఎంత వేస్తున్నారో తెలియడం లేదని, ఉద్యోగంలో ఎప్పుడు ఉంచుతారో.. ఎప్పుడు తొలగిస్తారోనని భయంభయంగా ఉంటుందని చెప్పారు. మహిళలను డ్వాక్రా గ్రూపులుగా సమీకరించడంతోపాటు ఏ కొత్త పథకం పెట్టినా దాన్ని జనంలోకి తీసుకెళ్తున్నామని, ప్రభుత్వ సమావేశాలకు ప్రజల్ని తీసుకెళ్లే బాధ్యతా మోస్తున్నామని అన్నారు. టిడ్కో ఇళు ,, జగనన్న కాలనీల్లో పనులనూ తామే చూస్తున్నామన్నారు. అయినా సరైన వేతనాల్లేవన్నారు. 2008లో రూ.3 ఇవ్వగా 2019లో రూ.8 వేలు సమైఖ్య ఖాతాల్లో జమ చేస్తున్నారని, వాటిని తీసుకోవాలంటే ముగ్గురు సమైఖ్య లీడర్లు సంతాకాలు పెట్టాల్సి వస్తోందని అన్నారు. కనీస వేతనం రూ.18 వేలు అమలుతోపాటు విరమణ వయస్సును 62 ఏళ్ల అమలు చేయాలని, ఆ వేతనాలను నేరుగా తమ ఖాతాల్లో వేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, బీమా కల్పించాలని, రాజకీయ వేధింపులు అరికట్టాలని కోరారు. ఈ సందర్భంగా 12 మందితో ఆంధ్రప్రదేశ్ మెప్మా ఉద్యోగుల సంఘం (సిఐటియు) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా సిఐటియు మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా ఉషారాణి, ఉపాధ్యక్షులుగా ఆంజలి, అనంతలక్ష్మీ, ప్రధాన కార్యదర్శులుగా కె.లక్ష్మీరాజ్యం, సుమిత్ర, నాగజ్యోతి, సహాయ కార్యదర్శులుగా షేక్ మైమున్నిసా, టి.పద్మ, సుమిత్ర, కోశాధికారిగా షేక్ మౌలాలి ఎన్నికయ్యారు.

మాట్లాడుతున్న డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు

ఆరువేల పోస్టులతో డీఎస్సీ దారుణం

రేపు గాంధీ పార్క్ వద్ద ధర్నా : డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలుంటే 6100 పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనిచ్చి నిరుద్యోగ యువతను మోసం చేస్తోందని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు ఆంజనేయరాజు, కె.సాయికుమార్ విమర్శించారు. ఈ సందర్భవారు మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చాక 23 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలను మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని గత ఎన్నికలప్పుడు హామీనిచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అనంతరం అదిగో ఇదిగో అంటూ నాలుగున్నరేళ్లు కాలయాపన చేశారని అన్నారు. పైగా ఎన్నికల వేళ అతితక్కువ పోస్టులతో ప్రకటన విడుదల చేయడం మరోమోసమన్నారు. ఈ నేపథ్యంలో పోస్టులను పెంచాలని కోరుతూ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నరసరావుపేట స్టేషన్ రోడ్డులోని గాంధీపార్కు వద్ద ధర్నాచౌక్‌లో శుక్రవారం ధర్నా చేయనున్నట్లు చెప్పారు. ధర్నాలో నిరుద్యోగ యువత భారీగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కంది.. ఈసారి బాగుంది..

- దిగుబడి తగ్గడంతో ఆశాజనకంగా మార్కెట్ ధర
- పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొనుగోలుకు ఏర్పాట్లు

అమ్మకం కోసం పిడుగురాళ్ల మార్కెట్ యార్డులో ఆరబోసిన కందిపంట

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఎన్నో ఆటుపోట్ల తర్వాత సాగు చేసిన కందిపంట రైతులకు ఇప్పుడు ఆశాజనకంగా కనిపిస్తోంది. ప్రభుత్వం మద్దతు ధర రూ.7,500 ఉండగా మార్కెట్ ధర రూ.9,500 వరకూ ఉంది. ఇదే ధరకు ప్రభుత్వమూ కందిపంటను కొనాలని ఆదేశించినట్లు అధికారులు చెబుతున్నారు.

పల్నాడు జిల్లాలో మిర్చి దెబ్బతినడంతో ఆ పైరును పీకేసిన రైతులు కంది సాగుకు ఆసక్తి చూపారు. జిల్లా మొత్తంగా 52,500 ఎకరాల్లో ఈ ఏడాది కంది సాగైంది. వాతావరణం అంతా అనుకూలిస్తే ఎకరాకు 10 క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుంది. తామర పురుగు, పూతరాలు, తుపాను వల్ల పైరు కొంత దెబ్బతిన్న నేపథ్యంలో జిల్లా మొత్తంగా సగటు దిగుబడి ఆరేడు క్వింటాళ్లు వస్తుందని అంచనా. నవంబర్, డిసెంబర్‌లో సాగైన పొలాల నుండి ఇప్పటికే పంట చేతికొచ్చింది. జనవరిలో సాగైన పొలాల్లో ఈ నెలాఖరుకు పంట చేతికొస్తుంది.

గతంలో మార్క్‌ఫెడ్ ద్వారా పంట కొనుగోలు చేయగా ఈ సారి జిల్లా జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో రైతు భరోసా కేంద్రాల ద్వారా పౌరసరఫరా శాఖ ఆధ్వర్యంలో పంట కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయించింది. పల్నాడు జిల్లాలో మూడున్నర లక్షలకు క్వింటాళ్లకు పైగా దిగుబడి వచ్చే అవకాశం ఉంది. ఇందులో 5 వేల టన్నులు (50 వేల క్వింటాళ్లు) కొనుగోలు కేంద్రాల ద్వారా కొనాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. పౌరసరఫరాల శాఖ ద్వారా జిల్లాలో రేషన్ కార్డుదారులకు ప్రతినెలా 600 టన్నుల కందిపప్పును సరఫరా చేయాల్సి ఉంటుంది. ఇందుకు అవసరమైన కందులను ప్రభుత్వమే కొనుగోలు చేసి వాటిని స్థానికంగానే మిల్లర్లకు ఇచ్చి ప్రాసెస్ చేయించి కార్డురులకు సరఫరా చేయాలని భావిస్తున్నారు.

ప్రస్తుత మార్కెట్‌లో పప్పు దినుసుల దిగుబడి తక్కువగా ఉండడం, అవసరాల దృష్ట్యా కంది పంటను మద్దతు ధరకు మించి ఉన్న మార్కెట్ ధర ప్రకారమే కొనాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. క్వింటాళ్ మార్కెట్ ధర రూ.9500కు కొంటామంటున్నారు. ఇందుకుగాను జిల్లాలో 35 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం దుర్గిలోనే కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయి. ప్రస్తుతం కాయదశలో ఉన్న పంట చేతికొచ్చాక మిగతా కేంద్రాల్లోనూ కొనుగోళ్లు ఉంటాయని అధికారులంటున్నారు. ఇదిలా ఉండగా గతంలో మార్క్‌ఫెడ్ ద్వారా కోనుగోలు చేసినప్పుడు క్వింటాళ్‌కు రెండు కిలోల తరుగు తీసేవారని, బ్యాంగులు, హమాలీ ఖర్చులను ముందు రైతులు పెట్టుకుంటే ఆ తర్వాత వారి ఖాతాల్లో జమ చేసేవారని ఇప్పుడు పద్ధతి మారిందని రైతులు చెబుతునానరు. బ్యాగులు, హమాలీల ఖర్చు, రవాణాకు కలిపి క్వింటాళ్‌కు రూ.74 చొప్పున పంట కొనుగోలు ధరలోనే కలిపి ఇస్తున్నారని అంటున్నారు.

పంట అమ్ముకునే రైతులు తమ పంటను ఈ-క్రాప్‌లో నమోదు చేయించి ఉండాలి. ఆధార్ కార్డులతో రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదిస్తే అధికారులు పంటను పరిశీలించి కొనుగోలుకు నిర్ణయిస్తారు. ఎకరాకు నాలుగున్నర నుండి ఐదు క్వింటాళ్లే కొనుగోలు చేస్తామని అధికారులు చెబుతున్నారు. ఎకరా కంది సాగుకు రూ.30-40 వేల వరకూ రైతులు ఖర్చు చేశారు. పరిస్థితులన్నీ అనుకూలిస్తే నష్టాలు రాకుండా కొద్దిమొత్తంలో అయినా మిగుళ్లు చూడగలుతామని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

రేపు నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ తదితరులు

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహిస్తామని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. ఈ మేరకు పోస్టర్‌ను సంబంధిత శాఖాధికారులతో కలిసి కలెక్టరేట్‌లో బుధవారం ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ అన్ని విద్యాసంస్థలకు మందులు పంపిణీ చేయాలని, మండల ప్రత్యేకాధికారుల పర్యవేక్షించాలని చెప్పారు. నులిపురుగుల వలన రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బరువు తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఆల్బెండజోల్ టాబ్లెట్ ద్వారా నులిపురుగులను నివారించొచ్చని అన్నారు. ప్రతి విద్యార్థికి నులి పురుగుల నివారణ టాబ్లెట్ అందజేయాలని, 9వ తేదీన మాత్రలు తీసుకొని పిల్లలకు 10, 11 తేదీల్లో విధిగా అందించాలని స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో 1-19 ఏళ్ల వయసుగల ప్రతి ఒక్కరికీ నులిపురుగుల నివారణ టాబ్లెట్లను అందజేయాలన్నారు. భోజనం అనంతరం మాత్రమే టాబ్లెట్ తీసుకోవాలని సూచించారు. ఒకటి నుండి రెండేళ్ల చిన్నారులకు సగం టాబ్లెట్ వేయాలన్నారు. పులి పురుగుల నివారణ టాబ్లెట్లు తీసుకోవడం వల్ల ఇతర ఆరోగ్య సమస్యలు రావని, మాత్రలు వేసిన అనంతరం ఎటువంటి అనారోగ్య లక్షణం కనిపించినా వెంటనే వైద్యాధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌బిఎస్‌కె కో-ఆర్డినేటర్ డాక్టర్ స్వర్ణ రాజరాజేశ్వరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో రైతుకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - రెంటచింతల : విద్యుత్ షాక్‌తో రైతు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని మిట్ట గుడిపాడులో బుధవారం వెలుగు చూసింది. గ్రామానికి చెందిన మంచి సత్యం తన మంగళవారం ఉదయం తన పొలానికి వెళ్లి బోరు మోటారుకు ఎడ్జ్ ఫీజు వేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి పడిపోయాడు. రాత్రి 10 గంటలైనా సత్యం ఇంటికి రాకపోవడంతో కుమారుడు లక్ష్మీనారాయణ, బంధువులు వెతకడం ప్రారంభించారు. చివరికి పొలంలో పొట్ట భాగం బాగా కాలిపోయి అపస్మారక స్థితిలో పడి ఉండడం చూసి స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం గుంటూరుకు తరలించారు.

విధుల్లోకి నూతన తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్

ప్రజాశక్తి - అచ్చంపేట : అచ్చంపేట నూతన తహశీల్దార్‌గా కె.ప్రవీణ్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో ప్రకాశం జిల్లా కనిగిరిలో పని చేసి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకూ ఇక్కడ పని చేసిన సిహెచ్ పద్మాదేవి డిప్యూటీ కలెక్టర్‌గా ప్రమోషన్‌పై ప్రకాశం జిల్లాకు వెళ్లారు. రానున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని నూతన తహశీల్దార్ కోరారు.

ఆ సమయంలో కుటుంబం గురించి ఒక్కసారి ఆలోచించండి

రోడ్డు భద్రతపై అవగాహన కోసం ప్రచారరథాన్ని ప్రారంభించిన ఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అవగాహన ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అవగాహన ప్రచార రథాన్ని నరసరావుపేటలోని పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు భద్రత ఎన్‌జిఒ నరసరావుపేట కన్వీనర్ బికె దుర్గ పద్మజ ఆధ్వర్యంలో గతనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 19 వరకు రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణం రోడ్డు భద్రతా నియమాలను పాటించకపోవడమేనన్నారు. నిర్లక్ష్యంగా, విశ్రాంతి లేకుండా ఎక్కువ దూరం వాహనం నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించక పోవడం, అతివేగం, యు- టర్న్ తీసుకునేటప్పుడు ఇతర వాహనాలను గమనించక పోవడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని వివరించారు. రోడ్డు భద్రతా నియమాలపై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలని, కుటుంబ సభ్యులతోపాటు ఇతరులకు వీటిని చెప్పాలని సూచించారు. కుటుంబంలో ఒక్కరు ప్రమాదానికి గురైనా, ఒక్కరు మరణించినా ఆ కుటుంబం మొత్తం ఎన్నో ఇబ్బందులకు గురవుతుందని చెప్పారు. వాహనాలను నడిపేటప్పుడు కుటుంబం గురించి ఒక్కసారి ఆలోచించాలని కోరారు. సీటు బెల్టు ధరించక పోవటం, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టీవ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన చట్టపరమైన ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనం నడిపేటపుడు ఏకాగ్రత ప్రధానమని చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్.రాఘవేంద్ర, ఎఆర్ ఆదనపు ఎస్పీ డి.రామచంద్రరాజు, ఎస్ఐబి సిఐ ప్రభాకర్, ఆర్ఐలు వెంకటరమణ, రవికిరణ్, రమణారెడ్డి, సభ్యులు బంగారయ్య, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ఆల్ ఇండియా కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన జరుగు గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అన్నారు. బుధవారం రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు అమ్మిశెట్టి రంగారావు అధ్యక్షతన ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద రైతులతో సమావేశం జరిగింది.సమావేశంలో జొన్న శివశంకరరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకువచ్చారని ఆయన విమర్శించారు. ఈ విధానాల వలన రైతులు పండించిన పంటలకు సరైన మద్దతు ధర కల్పించలేదని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా దేశ సంపదను, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్ప చెప్పేందుకు పార్లమెంటులో నల్ల చట్టాలను తీసుకువచ్చారని, రైతులను వ్యవసాయ రంగాన్ని నష్టపరిచేందుకు, వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు బిగించే ప్రక్రియ కు పూనుకున్నారని అన్నారు. రైతుల పండించిన పంటలకు మద్దతు ధర సీ టు ప్లస్ 50 శాతం మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలన్నారు. అదేవిధంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి, నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చటం అటు పారిశ్రామిక రంగాన్ని, ఇటు కార్మికులను మోసం చేయడమేనని ఆయన అన్నారు. సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందని ఆయన అన్నారు. రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి

కుంచనపల్లిలో మాట్లాడుతున్న జొన్న శివశంకరరావు

మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారిచ్చేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం పూనుకుందని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి, 600 రూపాయల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా కార్మికులకు కనీస వేతన చట్టం ప్రకారం 21000 వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16వ తేదీన జరుగు గ్రామీణ బంధు లో రైతులు, కౌలు రైతులు వ్యవసాయ, కార్మికులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని బంద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బడుగు వెంకటేశ్వరరావు, బొడ్డు ప్రసాదు, అమర ఉమామహేశ్వరరావు, అమ్మిశెట్టి సుబ్బారావు, బొడ్డు బాసయ్య పాల్గొన్నారు.

కొల్లిపరలో మామాట్లాడుతున్న ములకా శివసాంబిరెడ్డి

పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కొల్లిపర

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా కిసాన్ మోర్చా కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన జరిగే గ్రామీణ బందులు జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబి రెడ్డి కోరారు బుధవారం కొల్లి పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయితీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల ఫలితంగా ప్రతిరోజు సుమారు 30 మంది రైతులు, కౌల రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు గత ఐదు సంవత్సరాలుగా వ్యవసాయ రంగానికి కేటాయించిన లక్ష కోట్లను వ్యవసాయ రంగ అభివద్ధికి కత్తి చేయకుండా మురగ పెట్టినదని ఆవేదన వ్యక్తం చేశారు సిఐటియు కొల్లిపర మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్ మాట్లాడుతూ 16వ తేదీన జరిగే గ్రామీణ బంద్ లో రైతులు,కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

పారిశుధ్య పనులు పక్కాగా చేపట్టాలి

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో రానున్న 10 రోజుల్లో పారిశుధ్య పనుల్లో మార్పు రావాలని, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో ప్రజలకు మెరుగైన పారిశుధ్యం అందించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ప్రజారోగ్య అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ చాంబర్‌లో ప్రజారోగ్య విభాగం, ఇంజినీరింగ్ అధికారులతో పారిశుధ్య పనులు, నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ, చెత్త తరలింపులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శానిటరీ సూపర్వైజర్లు ప్రతి రోజూ ఒక సచివాలయం పరిధిలో పర్యటించి పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని, ఎక్కడైనా కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలకు సిఫార్స్ చేయాలన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ల వారీగా పారిశుధ్య కార్మికుల రేషనలైజేషన్ జరగాలని, ప్రధాన రోడ్లు, డ్రైన్ల పూడికతీత, ఇంటింటి చెత్త సేకరణకు కార్మికులకు భాధ్యతలు కేటాయించాలని ఎస్ఎస్ లను ఆదేశించారు. ఈ-ఆటోలు ఉన్న ప్రాంతాల్లో నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ, తడిపొడి వేరుగా జరగాల్సిందేనని స్పష్టం చేశారు. నగరంలో క్లస్టర్ కంపోస్ట్ యూనిట్లను, టెర్రస్, కిచెన్ గార్డెన్ లను ప్రోత్సహించాలని, వారికి అవసరమైన కోకో పిట్‌ను అందించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. నగరంలో పారిశుధ్య పనుల కోసం

మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

కేటాయించిన ట్రాక్టర్లు, కాంపాక్టర్లు, ఈ-ఆటోలకు జిపిఎస్, డంపింగ్ యార్డ్ ల వద్ద సిసి కెమెరాల విజువల్స్ వచ్చేలా అధునాతన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను జిఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేయాలని ఎస్ఈ, ఈఈలను ఆదేశించారు. నగరంలో పెండింగ్‌లో ఉన్న జిటిఎస్‌ల నిర్మాణ పనులను వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్.ఈ. సుందర్రామిరెడ్డి, సిఎంఓహెచ్ డాక్టర్ డి.ఆషా, ఎంహెచ్ఓ(ఎఫ్ఏసి) మధుసూదన్, ఈఈ కొండారెడ్డి, యస్.యస్.లు రాంబాబు, ఆనందకుమార్, ఆయుబ్ ఖాన్, పాల్గొన్నారు.

పాటిబండ్ల రాంబాబుకు పలువురు అభినందన

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్

పెదనందిపాడు సొసైటీ ఛైర్మన్‌గా నాగులపాడుకు చెందిన వైసీపీ నాయకులు పాటిబండ్ల రాంబాబు ఎంపికైనారు. ఈ మేరకు పత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్సీపి.సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ నుండి పార్టీ అధికార నియమక పత్రాలను పాటిబండ్ల రాంబాబు అందుకున్నారు. ఈ మేరకు బుధవారం పెదనందిపాడులోని రాంబాబు కార్యాలయంలో పెదనందిపాడు సొసైటీ ఛైర్ పర్సన్ గా ఎంపికైన రాంబాబును పలువురు వైసిపి నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ. సొసైటీ అభివద్ధికి కృషి చేస్తూ రైతులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో. సొసైటీ సి ఈ ఓ భాస్కర్. కాకుమాను ఎంపీపీ. ఆర్ శ్రీనివాసరావు. ఎన్ఆర్ఐ రావి శ్రీకాంత్. బండి నాగభూషణం . కొరివి గోవిందు. పాటిబండ్ల నాగబాబు . కొరివి నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

చలో విజయవాడను జయప్రదం చేయండి

ఆశా వర్కర్ల రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి - పెదకాకాని

ఆశాల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే చలో విజయవాడను 8వతేదీ జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ పిలుపిచ్చారు. పెదకాకానిలో ఆశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నాయకులు బి రాజ్యలక్ష్మి అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు.సమావేశంలో వై నేతాజీ, యూనియన్ నాయకులు కె అన్నమ్మ మాట్లాడారు. ఆశాలకు పనిభారం తగ్గించాలని, సర్వేలు, యాప్‌ల ఆన్‌లైన్ పనులు తగ్గించాలని, నాణ్యమైన హెచ్‌బిమీటర్లు ఇవ్వాలని ప్రభుత్వాన్నికోరాలన్నారు. వెనిగండ్ల పిహెచ్‌సిలో మెడికల్ ఆఫీసర్‌కు వినతులను ఆశాలు, వైనేతాజీ అందజేశారు.

వెనిగండ్ల పిహెచ్‌సిలో వినతి పత్రం ఇస్తున్న నేతాజీ, ఆశాలు

ఓటర్ల వెరిఫికేషన్ పక్కాగా చేపట్టాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఓటరు మార్పులు, చేర్పులు, తొలగింపుల దరఖాస్తులను బిఎల్‌ఓలు ప్రత్యేక శ్రద్ధతో వెరిఫికేషన్ చేయాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, పశ్చిమ నియోజకవర్గ ఈఆర్‌ఓ కె.రాజ్యలక్ష్మీ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గ బిఎల్‌ఓలు, సూపర్వైజర్ అధికారులతో ఎన్నికల ఓటర్ల తుది జాబితాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఓటరు తుది జాబితా అనంతరం నూతన ఓటు నమోదు, మార్పుల దరఖాస్తులు అందుతున్నాయని, వాటిని బిఎల్‌ఓలు నిశితంగా పరిశీలించాలన్నారు. తొలగింపు దరఖాస్తులు వస్తే జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం తప్పనిసరి అని అన్నారు. సమావేశంలో ఏఈఆర్‌ఓలు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు నుండి బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

జిల్లాస్థాయిలో సత్తా చాటిన వైష్ణవి విద్యార్థులు

ప్రజాశక్తి-తెనాలి

ఇంటర్ కాలేజియేట్ లిటరసీ పోటీల్లో పట్టణానికి చెందిన వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. గుంటూరు హిందూ కళాశాల్లో బుధవారం నిర్వహించిన క్విజ్, వక్తృత్వం పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను కళాశాల విద్యార్థులు సొంతం చేసుకున్నారని వైష్ణవి కళాశాల ప్రిన్సిపాల్ పాటిబండ్ల శ్రీనివాసరావు తెలిపారు. క్విజ్ పోటీల్లో ఎస్‌కె ఖాదర్ షరీఫ్, బి.మణి సుబ్బారావు, ఎల్ లింగేశ్వరరెడ్డి పాల్గొని ప్రథమ స్థానాన్ని పొందగా, వక్తృత్వంలో సిహెచ్ లక్ష్మీదుర్గ, వి.కమలనైని పాల్గొని ద్వితీయ స్థానాన్ని పొందారు. విజేతలకు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు బహుమతులు అందించారని, కార్యక్రమంలో హిందూ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాదు, వైష్ణవి కళాశాల అధ్యాపకులు బాబు పాల్గొన్నారు. విజేతలైన విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు.

మందులు, ఆకుకూరలు పంపిణీ చేస్తున్న వైద్యులు

ప్రభుత్వ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సాధారణ వ్యాధుల వ్యాధులతోపాటు కంటి పరీక్షలు, స్త్రీల వ్యాధులు, గర్భిణులకు ప్రత్యేక వైద్య నిపుణులచే సేవలు అందించారు. పోషకాహారాలు, రక్తహీనతపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష అవగాహన కల్పించి ఐరన్, కాల్షియం టాబ్లెట్లు, ఆకుకూరలు పంపిణీ చేశారు. బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనత లోపం ఉన్న బాలికలకు ఐరన్ టాబ్లెట్లు పంపిణీ చేశారు. సాధారణ వైద్య నిపుణులు డాక్టర్ మౌనిక, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ అయేషా, ఎయిమ్స్ సిఎఫ్ఎం డిపార్ట్మెంట్ వైద్యులు డాక్టర్ అనురాగ్ సింగ్ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఉచితంగా అందజేస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్నారై కంటి వెలుగు కోఆర్డినేటర్ సుబ్బారావు, హెల్త్ సెంటర్ సూపర్వైజర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చేబ్రోలు మండల తహశీల్దారుగా రమాదేవి

ప్రజాశక్తి - చేబ్రోలు

బుధవారం చేబ్రోలు మండల తహసీల్దారుగా ఇ. రమాదేవి బాధ్యతలు స్వీకరించారు. తహసిల్దార్ కె వి గోపాలకృష్ణ చేబ్రోలు నుండి బదిలీ అయ్యారు. ఎన్నికల నేపథ్యంలో నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం తహసిలారుగా విధులు నిర్వర్తిస్తున్న రమాదేవిని చేబ్రోలు మండలానికి బదిలీ బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రమాదేవి మాట్లాడుతూ సాధారణ ఎన్నికలను సజావుగా జరిగేలా చూడటం మరియు రెవెన్యూ సాధారణ సేవలను సమర్ధవంతంగా నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. రమాదేవికి కార్యాలయం సిబ్బంది, మరియు విఆర్వోలు , మండల సర్వేయర్ , సర్వే సిబ్బంది శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఎన్నికలకు సిద్ధమవ్వాలి: టిడిపి

ప్రజాశక్తి-పెదకూరపాడు

నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎన్నికలకు సంసిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి వైసిపి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను ప్రజలకు తెలియజేసి, వారిని చైతన్యవంతం చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో బూత్ కమిటీ కన్వీనర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు అందరూ కలిసికట్టుగా పని చేయాలని చెప్పారు. ఎప్పటికప్పుడు ఓటర్ల జాబితాపై వెరిఫికేషన్ చేయాలని, వైసిపి వాళ్ళ దొంగ ఓట్లను తొలగించేందుకు ఫారం-7ను ఈఆర్ఓకి ఇవ్వాలన్నారు. నూతన ఓట్లు ఫారం-6 అప్లికేషన్లు దరఖాస్తు చేయాలన్నారు.

అసమర్థ పాలనతో అస్తవ్యస్తం

వైసిపి అసమర్థ పాలనతో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారాయని, ఉపాధి లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి అర్తిమల్ల రమేష్ విమర్శించారు. బుధవారం పరస గ్రామంలో 'మన ఇంటికి మన కొమ్మాలపాటి' కార్యక్రమం నిర్వహించారు. టిడిపి మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు బెల్లంకొండ రామ్ గోపాలరావు, వడ్లమూడి అప్పారావు, మద్దినేని సత్యం, వెల్లల చెరువు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న న్యాయవాదులు

ప్రజా వ్యతిరేక భూహక్కుల చట్టాన్ని రద్దు చేయండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ప్రజా వ్యతిరేక ఎపి భూహక్కుల చట్టం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సత్తెనపల్లి తాలూకా కోర్టు ప్రాంగణం వద్ద న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు బుధవారం నాటికి రెండో రోజుకు చేరింది. నిరహరదీక్షల శిబిరాన్ని సీనియర్ న్యాయవాది, పివి నరసింహాశాస్త్రి ప్రారంభించారు. సత్తెనపల్లి డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు న్యాయవాదులకు మద్దతు తెలిపారు. రెండో రోజు నిరాహారదీక్షల్లో న్యాయ వాదులు చిలుకా చంద్రశేఖర్, నరిశెట్టి వేణుగోపాల్, జూపల్లి శేషయ్య పాల్గొన్నారు.

విప్పర్లరెడ్డిపాలెం మాజీ అధ్యక్షుడుకి ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండలంలోని విప్పర్లరెడ్డి పాలెం మాజీ అధ్యక్షుడు దుద్దు కుంట నారాయణరెడ్డి భౌతిక కాయాన్ని పార్టీ నాయ కులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బుధవారం సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నారాయణరెడ్డి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. విప్పర్ల రెడ్డిపాలెంలోని వరికూటి ఓబుల్‌రెడ్డి పెద్దకర్మ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు .

రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - విజయపురిసౌత్

విద్యార్థినీ,విద్యార్థులు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని మాచర్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.శేషురెడ్డి అన్నారు. బుధవారం వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో స్థానిక న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్డు ప్రమాదాలు-నివారణ అంశంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు అధ్యక్షత వహించారు. శేషురెడ్డి మాట్లాడుతూ 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వాహనాలు నడిపేసమయంలో భద్రతల సూచికలు పాటించడంతోపాటు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు, ప్రయాణం చేసినప్పుడు హెల్మెట్ ధరించాల్సి ఉందని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లా డుతూ విద్యార్థి దశలోనే సేవాతత్వం అలవర్చు కోవాలని కోరారు. అనంతరం శేషురెడ్డిని దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ జగ దీశ్వర్‌రెడ్డి, వాసవి క్లబ్ ప్రతినిధులు టి.వెంకట నాగేశ్వరరావు, సిహెచ్ నాగేశ్వరరావు, పి.పిచ్చయ్య, పి.నరసింహారావు, సిహెచ్ సత్యనారాయణ, బి.రాజ్‌కుమార్, ఆర్య వైశ్య మహిళా మండలి నేతలు ఎం. వెంకటలక్ష్మి, పి. ధనలక్ష్మి, కె.గిరిజ పాల్గొన్నారు.

'ప్రశాంత వాతావరణం చెడగొడుతున్న చదలవాడ'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నీచమైన రాజకీయాలు చేయడంలో డాక్టర్ చదలవాడ ముందు ఉంటాడని నియోజ క వర్గంలో అలజడులు సృష్టించి కొత్త రాజకీయాలకు తెరలేపారని టిడిపి నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడపై ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గుంటూరు రోడ్ లోని పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మంగళవారం రొంపిచర్ల మండలం తురుమెళ్ళ గ్రామంలో జరిగిన సంఘటన పార్టీలకు , కులాలకు సంబంధం లేదని తురుమెళ్ళ గ్రామంలో ఒక కుటుంబానికి సంబంధించిన గొడవలు తప్ప పార్టీలకు ఎలాంటి సంబంధం లేదన్నారు. డాక్టర్ చదలవాడ అవన్నీ తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. తురుమెళ్ళ లో శ్రీనివాసరావు, రామారావు ఒకే కుటుంబానికి చెందిన వారని, గత నెలలో ఇరు కుటుంబాల మధ్య గొడవ జరిగాయని రొంపిచర్ల పోలీస్ స్టేషన్లో ఈ ఏడాది మొదటి కేసు అని తెలిపారు. గుట్కా, మట్కా, గంజాయి వ్యాపారం ఎమ్మెల్యే కనుసన్నల్లో ఎమ్మెల్యే అనుచరులు చేస్తున్నారని అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. రాజకీయం కోసం గ్రామీణ ప్రాంత ప్రజలను ఇబ్బందులు పెట్టడం తగదన్నారు. గతంలో టిడిపికి చెందిన మహిళ నాయకురాలు గంజాయి కేసులో అరెస్టు కావడం ఎంతో మంది వద్ద లక్షల రూపాయలు డబ్బులు తీసుకుని ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. నరసరావుపేట నియోజకవర్గంలో ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని, చదలవాడ కూడా ప్రశాంతంగా రాజకీయాలు చేసుకోవాలని హితవు పలికారు.

బాలల పరిరక్షణకు భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి-అమరావతి

బాలల స్నేహ పూరిత ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి అన్నారు. మండలంలోని అత్తలూరులోని ఆర్గానిక్స్ హాలులో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా, పోలీస్, విద్యా శాఖ వారికి అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ప్రాజెక్టు ఆఫీసరు పి. స్వర్ణ కుమారి అధ్యక్షత వహించారు .కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, శివ బాబు, మెడికల్ ఆఫీసరు. రవిబాబు,, పెదకూరపాడు విద్యాశాఖ అధికారి ప్రసాదరావు పాల్గొన్నారు.

దుర్గారావు కుటుంబానికి రూ.4 లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి-విజయపురిసౌత్

గత నెల 28 న వెల్దుర్తి మండలంలో అధికారపార్టీ,పోలీసుల వేధింపులకు మత్స్యకారుడు చోడిపల్లి దుర్గారావు బలయ్యాడని మాచర్ల టీడీపీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం విజయపురిసౌత్ లోని దుర్గారావు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతరం రూ.4 లక్షల చెక్కును అందజేశారు. ముందుగా చింతల తండాలో ఈ నెల 1 వ తేదీన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రమావత్ బుజ్జిబాయ్ స్వగృహానికి వెళ్లి ఆమె కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్య

క్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.శివారెడ్డి,మండల అధ్యక్షుడు ఎన్. వీరాస్వామి యాదవ్ తదితరులు ఉన్నారు.

గుడివాడ చిన్న గురునాధరావుకు సన్మానం

ప్రజాశక్తి-వినుకొండ

ఆర్యవైశ్యులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించాలని పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుడివాడ చిన్న గుర్నాధరావు అన్నారు. పట్టణంలోని వరసిద్ధి వినాయక స్వామి దేవ స్థానంలో బుధవారం స్వయంభు వరసిద్ధి వినా యక స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, నూత నంగా పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గురునాధరావును ఘనంగా సన్మానించారు.

ఒపిఎస్ అమలు చేసే వారికే ఓటు : యుటిఎఫ్

ప్రజాశక్తి-మాచర్ల : సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వారికి యుటిఎఫ్ సభ్యులు రానున్న ఎన్నికలలో ఓట్లు వేస్తారని యుటిఎఫ్ నాయకులు స్పష్టం చేశారు. జడ్‌పి బాలుర, బాలికల పాఠశాల ఆవరణలో 'మన ఓటు-మన భవిష్యత్', 'ఓట్ ఫర్ ఓపిఎస్' అనే

పోస్టర్లను ఆవి ష్కరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎ.నాసర్‌రెడ్డి, ఎస్‌కె ఆయే షా సుల్తానా, కెఎస్ రాజు, కె.కేశవరెడ్డి, పట్టాభి, నాగరాజు, రాజు, హెచ్ఎం షకీనా పాల్గొన్నారు.

డీ వామింగ్ టాబ్లెట్లు పంపిణీ

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు మండల పరిషత్ కార్యాలయంలో డి వామింగ్ టాబ్లెట్లు పంపిణీ, పోస్టర్ ఆవిష్కరణ ఎంఈఓ తాడిశెట్టి సత్యనారాయణ చేశారు. బుధవారం ఈ కార్యక్రమ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది దిలీప్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ప్రజాశక్తి-మాచర్ల : తెలుగుదేశం, వైసిపి పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టరు యరమల రామచంద్రారెడ్డి అన్నారు. పార్టీ కార్యా లయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పాతూరుకు చెందిన పుట్ట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పిన రామచంద్రారెడ్డి పార్టీలోకి వారిని సాదరంగా ఆహ్వానించారు.

కేజీ బేసిన్‌లో చమురు,గ్యాస్ లపై మన వాటా తేల్చుకోవాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట: ఆంధ్ర తీరంలోని చమురు నిక్షేపాలు దేశ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చ బోతున్నాయని, కేజీ బేసిన్ లోని చమురు, గ్యాస్ లపై మన వాటాను తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. కేజీ బేసిన్ లోని గ్యాస్ చమురులో ఆంధ్రుల వాటా పై పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సమావే శానికి సీని యర్ న్యాయవాది, కమ్యునిస్టు పార్టీ నాయకులు రావిపాటి వెంకటేశ్వరరావు(ఆర్‌వీ) అధ్యక్షత వహిం చారు. కార్యక్రమంలో కేజీ బేసిన్ సాధన సమితి నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్ రావు, శ్రీహరి, సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ, పేలూరి రామారావు, సిపిఎం సీనియర్ నాయకులు బొల్లు శంకరరావు, మానుకొండ ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ, టిడిపి, ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

స్కూటీపై నుండి పడి యువకుడు మృతి

ప్రజాశక్తి-అమరావతి :

ద్విచక్ర వాహనం టైరు జారిపోవడంతో ఆ వాహనాన్ని నడుపు తున్న వ్యక్తి కిందపడి మృతి చెందాడు. అమరావతిలోని పెద్దింటమ్మ గుడి దగ్గరలో బుధవారం ఈ ప్రమాదం జరి గింది. పోలీసుల కథనం ప్రకారం ధరణికోటకు చెందిన వల్లభనేని శివ నాగరాజు తన తాత సంవత్సరీకం సందర్భంగా కల్లు తాగేందుకు పెద్దిం టమ్మ గుడి వద్దకు తన మావయ్య నడకుదురు పుల్లారావు తో కలసి వెళ్లాడు. శివ నాగరాజు, పుల్లారావును దించి ఇప్పుడే వస్తానని చెప్పి స్కూటీపై వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మృతుడి తల్లి ఉమాదేవి ఫిర్యాదు మేరకు ఎస్ఐ ప్రసాద్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తప్పిన పెనుప్రమాదం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్: ఆగివున్న లారీని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన సంఘటన మండలంలోని నందిగామ పంచాయతీ పరిధిలోని మురళీ నగర్ సమీపంలో బుధవారం జరిగింది. పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. పిడుగురాళ్ల నుండి విజయవాడ వెళ్తున్న ఆర్టీసీ హయర్ బస్సు ఆగి ఉన్న లారీని వెనుక నుండి ఢీ కొట్టింది.ముందు వెళుతున్న గొర్రెల మందను తప్పించే క్రమంలో లారీ డ్రైవర్ తన వాహనాన్ని నిలిపాడు. అదేసమంలో విజయవాడ వెళ్తున్న బస్సు, లారీ ఢీ కొట్టింది. బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నారు. వారిని వేరే బస్సుల్లో ఎక్కించి వారి గమ్యస్థానాలకు పంపారు.

రేపు జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 9వ తేదీన ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారందరికి అల్బెండజోల్ మాత్రలు వంద శాతం మ్రింగించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. బుధవారం కలక్టరేట్‌లో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై ప్రచార పోస్టర్లను కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జెసి రాజకుమారి,నగర కమిషనర్ కీర్తి చేకూరి, డిఆర్ఓ పెద్ది రోజా, డి యం అండ్ హెచ్ డాక్టర్ విజయలక్ష్మీ , ఆర్‌బిఎస్‌కె కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణబాబుతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్ వాడీ , ప్రభుత్వ , ఎయిడెడ్ , ప్రైవేట్ స్కూల్స్, జూనియర్ కాలేజీల్లోని 4,72,534 మందికి అల్బెండజోల్ మాత్రలు వంద శాతం తీసుకునేటట్లు చర్యలు తీసుకోవాలని వైద్య శాఖాధికారులను ఆదేశించారు. అల్బెండజోల్ మాత్రలు సంబంధిత కేంద్రాలకు సకాలంలో అందించాలన్నారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో కలిగే దుష్ప్రభావాలలో ముఖ్యంగా రక్తహీనత కలిగి తద్వారా అలసటకు , నిరుత్సాహానికి గురై సరిగా చదువుపై శ్రద్ధ పెట్టలేకపోవడం , శారీరక ఎదుగుదల లేకపోవడం వంటివి సంభవిస్తాయనే వాస్తవాలను పిల్లల తల్లితండ్రులకు కూడా అవగాహన కలిగించాలన్నారు. అలాగే అల్బెండజోల్ మాత్రలు ఒకటి నుండి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రను నీటిలో కలిపి త్రాగించడం, రెండు సంవత్సరాలు పైబడి 19 సంవత్సరాల లోపు వారికి ఒక టాబ్లెట్ ను భోజనానంతరం ఒక గంట తరువాత నమిలి మ్రింగేటట్లు అవగాహన కల్పించాలన్నారు. లైన్ డిపార్ట్మెంట్ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలన్నారు. **ప్రజాశక్తి-తెనాలి:** నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా మలేరియా అధికారి టి.మురళీకృష్ణ సుబ్బరాయణం అన్నారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో బుధవారం ఎంపిడివో కావూరి శిల్పతో కలిసి నులిపురుగల దినోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కొలకలూరు, సంగంజాగర్లమూడి పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ దిలీప్, డాక్టర్ హనీఫ్‌కు ఆర్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. **ప్రజాశక్తి - చేబ్రోలు :** జాతీయ నులిపురుగుల దినోత్సవం లో భాగంగా చేబ్రోలు మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల స్థాయి పాఠశాల ఉపాధ్యాయులతో టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే జ్యోతి తెలిపారు. ఈ మేరకు బుధవారం మండలంలోని పాఠశాలప్రధానోపాధ్యాయులకు నులిపురుగుల టాబ్లెట్లను పంపిణీ చేశారు.

గుంటూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

జాతీయ నాస్తిక మేళాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తెనాలి

ఈనెల 10, 11 తేదీల్లో మంగళగిరి సమీపంలో చార్వాకాశ్రమంలో నిర్వహించే జాతీయ నాస్తిక మేళాను జయప్రదం చేయాలని నాస్తిక సమాజం తెనాలి శాఖ నాయకులు రావూరి శివకృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక ప్రజా సంఘాల నిర్మాణ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో జాతీయ మేళా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ నాస్తికత్వం అంటే సామాజిక అసమానతలను ప్రశ్నించేతత్వమేనన్నారు. ప్రజలు విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రసాద్, శ్రీనివాస్, బ్రహ్మారెడ్డి, శీలం నాగార్జున పాల్గొన్నారు.

టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావుకు మాతృ వియోగం

ప్రజాశక్తి మంగళగిరి

టిడిపి గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తల్లి పోతినేని శేషమ్మ(70) బుధవారం కన్నుమూశారు. ఆమె మృతికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. సిపిఎం నాయకులు జెవి రాఘవులు, ఎస్ ఎస్ చంగయ్య, ఎం పకీరయ్య, , వై కమలాకర్, ఎం రవి, టి శ్రీరాములు, పి బాలకృష్ణ, ఎం బాలాజీ, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె వి ఎస్ సాయి ప్రసాద్, టిడిపి, సిపిఐ నాయకులు తదితరులు శేషమ్మ భౌతికకాయంపై బోతికాయంపై పూలమాల వేసి నివాళు లర్పించారు. శేషమ్మ భౌతికకాయానికి గురువారం ఉదయం 9 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న సిఎస్ఇ అకాడమీ, హిందూ ఫార్మసీ ప్రతినిధులు

హిందూ ఫార్మసీలో నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల యాజమాన్యం, విశాఖపట్నం సిఎస్‌సి అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఫార్మ విద్యార్థులకు ఉపాధి నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీతో కాలేజి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియచేశారు. ఈ సందర్భంగా అకాడమీ సలహాదారు వై.రామ్ మోహనరావు మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు అవసరమైన డ్రగ్ డిస్కవరీ, క్లినికల్ రీసెర్చ్, డేటా మేనేజ్‌మెంట్, డి.ఎన్.ఎ. డీకోడింగ్ రంగాలలో సర్టిఫికేట్ కోర్స్ ఆన్‌లైన్‌లో ఏర్పాటు చేయటం వలన ఫార్మసీ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు ఉంటా యన్నారు. ఈ ఆన్‌లైన్ కోర్సుల సిలబస్‌ను వివిధ యూని వర్సిటీల నిపుణుల సమన్వయంతో తయారు చేసినట్లు, కోర్సు పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేయ నున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూద నరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు :జిల్లాలో పేదలందరికీ ఇళ్ళ పథకం స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జేసీ రాజకుమారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్‌తో కలసి పేదలందరికీ ఇళ్ళ పథకం స్థలాల రిజిస్ట్రేషన్, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, కులగణన, జగనన్న పాలవెల్లువ తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు , తహశీల్దార్లు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పేదలందరికీ ఇళ్ళ పథకం స్థలాలు దాదాపు 1,40,000 రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉన్నాయన్నారు. రిజిస్ట్రేషన్లకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సాంకేతిక, ఇతర సమస్యలను ఎప్పటికప్పుడు సబ్‌రిజిస్ట్రార్, సంబంధిత అధికారులను దష్టికి తీసుకు వచ్చి వెంటనే పరిష్కరించాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ, ఆరోగ్యశ్రీ యాప్‌ను లబ్దిదారుల స్మార్ట్ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేయించాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల ఈకేవైసీ చేయించాలని, జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ కార్యక్రమంలో సర్వే , క్యాంపులలో వైద్య పరీక్షలు సక్రమంగా నిర్వహించాలన్నారు. కులగుణన సర్వేను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలన్నారు. జగనన్న పాలవెల్లువ మూడవ విడత మండలాల్లో పాల సేకరణను ఫిబ్రవరి 15 వ తేదీ నుంచి ప్రారంభించేందుకు అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ పెద్దిరోజా, ఆర్డీఓ శ్రీఖర్, డిప్యూటి కలెక్టర్ (ట్రైని) కె.స్వాతి, డీఆర్డీఎ హరిహరనాద్, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, సీపీఓ శేషశ్రీ పాల్గొన్నారు.

హిందూ కాలేజీలో క్విజ్, వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక మార్కెట్ సెంటర్‌లోని హిందూ కాలేజి, ఇంటర్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజ్ఞాన్ యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ డాక్టర్ లీలా మోహన్ ప్రారంభించారు. అనంతరం బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యార్థు లకు చదువుతోపాటు, సామాజిక పరిశీలన అవసరం అని అన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి చెరువు రామ కృష్ణమూర్తి, కళాశాల అలైడ్ కోర్సుల డైరెక్టర్ డాక్టర్ ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ పి.ఎం.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ కె.దుర్గాప్రసాద్, ఐక్యూ ఇన్‌చార్జి డాక్టర్ పి.వేణు గోపాల్ తదితరులు విజేతలకు బహుమ తులు అంద జేశారు. క్విజ్‌లో తెనాలి వైష్ణవి కాలేజి, గుంటూరు ప్రభుత్వ మహిళా కాలేజిలు, వక్తృత్వంలో వైష్ణవి కాలేజి, నల్లపాడు సెయింట్ జోసఫ్స్ బహుమతులు గెలుచుకున్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్సీ లక్ష్మణరావు, తదితరులు

కార్పొరేషన్ కార్యాలయం గేటు వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

పాత బస్టాండ్ సెంటర్లో ఆటోస్టాండ్లు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

పాత బస్టాండ్ సెంటర్లో ఐదున్నర కోట్ల రూపాయలతో చేనేత భవన్ ను నిర్మాణం చేస్తున్నారు. దీంతో ఎన్నో సంవత్సరాలుగా పాత బస్టాండ్ సెంటర్ నుండి పడమర వైపు 10 గ్రామాల వరకు ఆటో డ్రైవర్లు ప్రయాణికులకు రవాణా సౌకర్యం కల్పించారు. భవన నిర్మాణ పూర్తి కావడంతో ఆటో స్టాండ్ అక్కడ ప్రాంతంలో పెట్టడానికి వీలులేదని కార్పొరేషన్ అధికారులు తెలియజేశారు. దీంతో బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ ఎం శ్రీనివాసరావు అక్కడకు చేరుకొని కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వాలని కోరారు. సిఐటియు నాయకులు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తో కమిషనర్ వి నిర్మల కుమార్ శ్యాంబర్ కు వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్పందించి ఆటో కార్మికులు కూడా జీవనం కొనసాగించాలని అందుకు తాను వ్యతిరేకం కాదని అన్నారు. ఆ ప్రాంతానికి వచ్చి ప్రత్యామ్నాయ గా స్థలాన్ని చూసి ఆటో స్టాండ్ ఏర్పాటుకు సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం భాగ్యరాజు, ఎం రవి, టి శ్రీరాములు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

టిడిపి అండగా ఉంటుంది : భువనేశ్వరి

ప్రజాశక్తి-తాడేపల్లి

ప్రజలకు ఎళ్లవేళలా టిడిపి అండగా ఉంటుందని నారా భువనేశ్వరి హామీనిచ్చారు. బుధవారం పెనుమాక గ్రామంలో బాధిత కుటుంబాలను ఆమె పరామర్శించారు. మూడు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బొడ్రాయి సెంటర్‌లో ప్రజలనుద్దేశించి ఆమె మాట్లాడారు. మాజీ సిఎం చంద్రబాబు నాయకుడు అరెస్టు సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను రాష్ట్రవ్యాప్తంగా సందర్శించి ఆదుకోవడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కళ్లం రాజశేఖరరెడ్డి, ఎంఎల్‌సి పంచుమర్తి అనురాధ, కొల్లి శేషు, వల్లభనేని వెంకట్రావు, పాలెపు వీరంద్రనాథ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మైక్రోబయాలజీతో లెర్నింగ్ టెక్నాలజీ సొసైటీ ఎంఒయు

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని వక్షశాస్త్రం, మైక్రో బయాలజీ విభాగాలు సొసైటీ ఫర్ లెర్నింగ్ టెక్నాలజీస్ (విజయవాడ) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ మేరకు బుధవారం విసి ప్రొఫెసర్ పి. రాజశేఖర్ సమక్షంలో లెర్నింగ్ టెక్నాలజీ నిర్వాహక కార్యదర్శి క్రాంతికుమార్, ఏఎన్యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి . కరుణ మార్చుకున్నారు. ఈ ఎం ఓ యూ ద్వారా అధ్యాపకులు, విద్యార్థులు సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు, వర్క్ షాపులు, ఉపన్యాస కార్యక్రమాలు, జాబు ఓ రియంటెడ్, స్కిల్ ఓరియెంటెడ్ కోర్సుల ఇంటర్నెట్ షిప్, ఇంటర్ డిసిప్లీనరీ యాక్టివిటీస్ పై సర్టిఫికెట్ కోర్సులు, బయో ఇన్ఫర్మేటిక్స్ బయో స్టాటిస్టిక్స్ టూల్స్, కంప్యూటర్ టూల్స్, మెషిన్ లెర్నింగ్ డీప్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై విద్యార్థులకు ఇంటర్ డిసిప్లీనరీ కంప్యూటర్ టూల్స్ అండ్ లాంగ్వేజెస్ రంగంలో పరిజ్ఞా నం, నైపుణ్యాల నిర్వహణ ను నిర్వహించనుంది. విశ్వవిద్యాలయ లైబ్రరీ సేవలు, పనిచేసే కంప్యూటర్లతో ప్రయోగశాలలు, వివిధ సాంకేతికపై శిక్షణ, అభివద్ధి కోసం ఇంటర్నెట్ సౌకర్యాలను పూర్తిగా నిర్వహించనుంది. ఈ సందర్భంలో మైక్రో బయాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ కె. మల్లికార్జున, డాక్టర్ ఎ. అమతవల్లి, డాక్టర్ జె మాధవి , సిడి ఇ డైరెక్టర్ డాక్టర్ బి. నాగరాజు, వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జాన్సన్ , నాక్ డైరెక్టర్ ప్రొఫెసర్ సంధ్య కోల పాల్గొన్నారు.

వ్యాపారులకు లేబర్ లైసెన్స్ లేకుంటే చర్యలు

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి పరిధిలోని అన్ని వ్యాపార సముదాయాలు లేబర్ లైసెన్స్ లని తప్పనిసరిగా కలిగి ఉండాలని మంగళగిరి సహాయ కార్మిక శాఖ అధికారి సీహెచ్ మూర్తి సూచించారు. ఈ మేరకు మంగళగిరి నగరంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో కలిసి వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. లేబర్ లైసెన్స్ లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని, అలానే కాలపరిమితి ముగిసిన వారు రెన్యూవల్ చేయించుకోవలన్నారు. అన్ని మీసేవాలు, గ్రామ వార్డు సచివాలయాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఫిబ్రవరి29 నాటికి లైసెన్స్ లు కలిగి ఉండాలని లైసెన్స్ లు లేని దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో మంగళగిరి ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు వర ప్రసాద్ తదితరులుపాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన

ప్రజాశక్తి-కొల్లిపర : ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలని తాసిల్దార్ ఎన్ శ్రీనివాసులు అన్నారు బుధవారం కొల్లిపర మండల పరిధిలోని మున్నంగి గ్రామం పంచాయతీ కార్యాలయంలో ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో ఈవీఎం ల ద్వారా ఎలా ఓటు వేయాలి ఈవీఎం మిషన్ పై ప్రజల్లో అపోహలు తొలగించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సుబ్బారావు ఆర్ఐ శ్రీనివాసరావు వీఆర్వో పంచాయతీ సిబ్బంది ఓటర్లు పాల్గొన్నారు

విజ్ఞాన్స్ విద్యార్థిని భార్గవికి పీహెచ్‌డీ

ప్రజాశక్తి-గుంటూరు

భార్గవిని అభినందిస్తున్న లావు రత్తయ్య

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన విద్యార్థిని దొడ్డ భార్గవికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ బుధవారం పీహెచ్‌డీ పట్టా అందజేసిందని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ‘ డిజైన్, సింథసిస్ ఆఫ్ నోవెల్ హెటెరోసైక్లిక్ కాంపౌండ్స్ బేస్డ్ ఆన్ సాక్యుబిట్రిల్, పైపరజిన్అండ్ ఇండజోల్ మోయిటీస్ అండ్ దేయిర్ బయలాజికల్ యాక్టివిటీస్’ అనే అంశంపై భార్గవి పరిశోధన చేసిందని పేర్కొన్నారు. యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ కోయ ప్రభాకర్, డాక్టర్ ఎం.శిరీషలు సంయుక్త గైడ్‌లుగా వ్యవహరించారు. భార్గవిని విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్ అభినందించారు.

ఇండిగ్లోబల్, క్లినోసాల్‌తో చిప్స్ ఒప్పందం

ప్రజాశక్తి-గుంటూరు

ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న కాలేజి, కంపెనీ ప్రతినిధులు

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజిలో ‘గ్లోబలైజేషన్ ఆఫ్ క్లినికల్ ట్రైల్స్: అపర్చునిటీస్ అండ్ ఛాలెంజస్’ అనే అంశంపై బుధవారం ఒకరోజు సెమినార్ నిర్వహిం చారు. అలాగే ఇండిగ్లోబల్స్ ల్యాబ్స్, క్లినోసాల్ రీసెర్చ్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధర తెలిపారు. చిప్స్ కాలేజి ఫార్మసీ ప్రాక్టీస్ డిపార్ట్‌మెంట్, ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో క్లిన్సోల్ రీసెర్చ్ ప్రైవేటు లిమిటెడ్ వ్యవస్థాపకులు, సిఇఒ సిఎస్ మజుబుద్దీన్, ఇండియన్ గ్లోబల్ ల్యాబ్స్ వ్యవస్థాపకులు, సిఇఒ డాక్టర్ సాంబశివరావు రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు. మజుబుద్దీన్ మాట్లాడుతూ ఫార్మారంగంలో వ్యవస్థాపకతకు భారత ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు ఏమిటో వాటిని ఎలా అందిపుచ్చుకోవాలో వివరించారు. సాంబశివరావు మాట్లాడుతూ ఫార్మా రంగంలో క్లినికల్ ట్రైల్స్‌లో వివిధ దశలు, అందులో ఎదురయ్యే సమస్యలు, వాటిని అధిగమించటానికి అనుసరించాల్సిన ప్రమాణాల గురించి వివరించారు.

టిజెపిఎస్‌లో ఇంటర్ విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టి.జె.పి.యస్ కళాశాలలో ఇంటర్ తర్వాత విద్యావకాశాలపై హిందూ పేపర్ సౌజన్యంతో విట్ యూనివర్సిటీచే అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.వి. బ్రహ్మం మాట్లాడుతూ ఇంటర్ దశ చాలా కీలకమైందని, ఈ దశ దాటి ముందుకు వెళితే విద్యార్థి జీవితంలో స్థిర పడినట్లని చెప్పారు. హిందూ న్యూస్ పేపర్ శాఖాదిపతి వి.అమర్ మాట్లాడుతూ సహజంగా విద్యార్థికి ఇంటర్ తరువాత ఎటువంటి విద్య చదువుకోవాలనే ఒత్తిడిలో ఉంటారని, అలా కాకుండా ఒక స్పష్టమైన ఆలోచనలతో ఉంటే గొప్ప లక్ష్యాలు చేరుకోవచ్చని పేర్కొన్నారు. ఇంటర్ తరువాత న్యాయశాస్త్రం, సైన్స్‌కోర్సు వంటి వాటిని ఎంపిక చేసుకుని ప్రణాళికా బద్ధంగా చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థానాన్ని చేరుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్. ప్రిన్సిపాల్. ఏ.భానుమురళి, ఇంటర్ ఇంచార్జి జి.సురేష్, అప్పారావు, డాక్టర్. పి.దేవేంద్రగుప్త తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ కేంద్రంలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా వర్సిటీ సి ఎస్ ఆర్ ద్వారా అనేక గ్రామాలలో పేద, బడుగు, బలహీన వర్గాలకు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అనేక శిక్షణ కార్యక్రమాలను వారి వద్దకే వెళ్లి ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణ ద్వారా అనేకమంది ఉపాధి పొంది జీవితాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం యూనివర్సిటీలో వృత్తి నైపుణ్యం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు టైలరింగ్, జ్యూట్ బ్యాగు మేకింగ్, బ్లాక్ ప్రింటింగ్, స్క్రీన్ ప్రింటింగ్, కుట్టు మిషన్ రిపేర్, శిక్షణ గృహ అవసరాల వస్తువుల తయారీపై ఉచితంగా శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని గ్రామీణ మహిళలు వృత్తి నైపుణ్యంలో శిక్షణ పొంది ఆర్థికంగా స్థిరపడాలని కోరారు. ఈ సందర్భంగా సి.ఎస్ ఆర్ కోఆర్డినేటర్ ఆచార్య సరస్వతి రాజు అయ్యర్ మాట్లాడుతూ ఇప్పటివరకు యూనివర్సిటీ పరిధిలో గల అనేక గ్రామాలలో శిక్షణ ఇచ్చామని ఇప్పటినుండి యూనివర్సిటీలోనే శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణను పొందగోరు వారు 984828 647, 9494964097 నంబర్లలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎంవి రమణను సంప్రదించాలని ఆమె సూచించారు.

రాజకీయ పార్టీలతో కలెక్టర్ సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎస్ఎస్ఆర్ -2024కు సంబంధించి అన్ని ప్రక్రియలు పూర్తి చేసి జనవరి 22వ తేది ఓటర్ల తుది జాబితాను ప్రచురించడం జరిగిందని, జనవరి 23వ తేది నుండి ఫిబ్రవరి 6వ తేది వరకు అందిన 29,184 క్లైమ్‌లను పరిశీలించి పరిష్కరించాల్సి వుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగర కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, డిఆర్ఒ పెద్ది రోజా, ఆర్డిఓ పి. శ్రీఖర్‌తో కలసి ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆప్ నుండి డాక్టర్ సేవాకుమార్, బిఎస్‌పి నంఉడి చిరతనగండ్ల వాసు, బిజెపి నుండి ఆర్.భాస్కరరావు, సిపియం నుండి వై.కృష్ణకాంత్, కాంగ్రెస్ నుండి బి.సునీల్, టిడిపి నుండి కె. శివరామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా తుది ప్రచురణ అనంతరం జనవరి 23వ తేది నుండి ఫిబ్రవరి 6వ తేది వరకు ఫారం -6 క్రింద 6,946 , ఫారం -6ఏ క్రింద 23 , ఫారం -7 క్రింద 6,460 , ఫారం -8 క్రింద 15,755 మొత్తం 29,184 క్లైమ్స్ అందాయన్నారు. కొత్తగా వచ్చిన ఈ క్లైమ్స్‌ను ఈఆర్ఓలు జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాటుకు ఇటీవల పరిశీలించడం జరిగిందని , ఇందుకు సంబంధించిన వివరాలు తదుపరి సమావేశంలో వివరించడం జరుగుతుందని తెలిపారు. గుర్తించిన అన్ని వల్నరబుల్ కేంద్రాల్లో, క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో, అలాగే 1,200 మంది పైబడి ఓటర్లు కలిగిన పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పిడబ్ల్యూడి ఓటర్లకు, 80 సంవత్సరాలు దాటిన వారికి ఇంటి వద్దే ఓటు వేసేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని , ఇందుకు వారు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవలసి వుంటుందని తెలిపారు.సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రవీంద్రరావు, లక్ష్మీకుమారి, జిఎంసి రాజ్యలక్ష్మీ , పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్, తహశీల్దార్లు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కార్మికులకు జీవో 11 ప్రకారం వేతనాలివ్వాలి

ఇంజినీరింగ్ కార్మికులతో ఉమామహేశ్వరరావు, తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు : మున్సిపల్ రంగం లోని ఇంజి నీరింగ్ కార్మికులకు జిఒ 11 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధ వారం తక్కెళ్లపాడులోని జిఎంసి హెడ్‌వాటర్ వర్క్సులో పనిచేస్తున్న వివిధ విభాగాల కార్మికుల సమావేశం ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఉమామహేశ్వ రరావు మాట్లాడు తూ ఇంజినీరింగ్ విభాగంలో వాటర్ వర్క్స్, స్ట్రీట్ లైట్స్, మెకానికల్, ఫిట్టర్స్, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రీషి యన్లు పనిచేస్తున్నారని, వారికి గత 10 సంవత్సరాలుగా అన్యాయం జరుగుతుంద న్నారు. వీరి సమస్యపై గత, ప్రస్తుత ప్రభుత్వాల హయాంలో అనేక పోరాటాలు చేశామని, ఇటీవల జరిగిన సమ్మె ఒప్పందంలో భాగంగా ప్రభుత్వం 9 మంది అధికారులతో కమిటీ కూడా వేసిందన్నారు. 2012లో కార్మిక శాఖ జారీ చేసిన జిఒ 11 ప్రకారం స్కిల్డ్ వర్క్ చేస్తున్న వారందరికీ స్కిల్డ్ జీతాలు ఇవ్వాల్సి ఉన్నా అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్ జీతాలు ఇస్తున్నారని తెలిపారు. దీనిని సరిచేయాలని, జిఒకు అనుగుణంగా ప్రభుత్వానికి రికమండ్ చేయాలని ఉమామహేశ్వరరావు కమిటీని కోరారు. కమిటీ నివేదిక ఇంజినీరింగ్ కార్మికుల జీతాలు పెంచే విధంగా లేకపోతే రాబోయే కాలంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. హెడ్‌వాటర్ వర్క్సులో పనిచేస్తూ దూర ప్రాంతాల నుండి వస్తున్న వారికి టిఎ, డిఎ ఇవ్వాలని, రిస్క్ వర్క్ చేస్తున్నందున ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని, అలాగే శాశ్వత స్వభావం కలిగిన పనిచేస్తున్నందున వీరందర్నీ పర్మినెంట్ చేయాలని కోరారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఇంజినీరింగ్ విభాగం కీన్వనర్ పూనేపల్లి శ్రీనివాసరావు, పాశం పూర్ణచంద్రరావు, హెడ్ వాటర్ వర్క్స్ నాయకులు పఠాన్ యాసిర్‌ఖాన్, నాగూర్‌భాషా, చైతన్య, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసరావు, జోసఫ్, దుర్గా ప్రసాద్, షేక్.షమీ, కె.సాయిబాబు పాల్గొన్నారు.

పారిశ్రామిక సంబంధాలు - కార్మిక చట్టాలు పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కోసూరి శ్రీ గౌరీ రాసిన ‘పారిశ్రామిక సంబంధాలు - కార్మిక చట్టాలు అనే పుస్తకం మొదటి సంచికను ఏ.ఎన్.యు ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ బుధవారం ఆవిష్కరించారు. ఏ.జీ పబ్లిషింగ్ హౌస్ సంస్థ ప్రచురించిన ఈ పుస్తకం ప్రపంచీకరణ నేపథ్యంలో మారుతున్న పారిశ్రామిక సంబంధాలు, కార్మిక చట్టాలపై సమగ్ర అవగాహన కల్పిస్తుందని, న్యాయ విద్యార్థులకు, న్యాయవాదులకు, పారిశ్రామిక వర్గాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని డాక్టర్ శ్రీ గౌరీ వివరించారు. పుస్తక ఆవిష్కరణలో పాల్గొన్న ఏ.ఎన్.యు రెక్టర్ ఆచార్య పి. వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ఆచార్య సంధ్య కోలే, ఆచార్య యల్. జయశ్రీ తదితర ప్రముఖులు డాక్టర్ కోసూరి శ్రీ గౌరీని అభినందించారు. కార్యక్రమంలో ‘లా’ డిపార్ట్మెంట్ కు చెందిన అధ్యాపకులు డా పి. వెంకట రమణ, డా. ఎన్. సతీష్, డా వై. కిషోర్, యస్. చంద్ర శేఖర్, వి. రాధిక, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు ఎకనామిక్స్ విభాగంలో జాతీయ సదస్సు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎకనామిక్స్ విభాగంలో రెండు రోజుల జాతీయ సదస్సు గురువారం ప్రారంభం అవుతుందని ఎకనామిక్స్ విభాగధిపతి, జాతీయ సదస్సు డైరెక్టర్, ప్రొఫెసర్ కడిమి మధుబాబు బుదవారం తెలిపారు. భారతదేశ వ్యవసాయ రంగంలో అధునాతన సాంకేతికత సవాళ్ల మరియు వ్యూహాలు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక సూచన అనేఅంశంపై జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ రంగంలో జన్యుపరమైన విత్తనాల వినియోగం, పౌష్టికాహారం, బిందు తుంపర సేద్యం వ్యవసాయంపై సంస్థాగత నవ కల్పనలు, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రభావం, వ్యవసాయ మార్కెటింగ్ లో నవకల్పనలు, అనుబంధ వత్తుల ద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే అంశాలు, రైతు భరోసా కేంద్రాల పాత్ర, చిన్న సన్న కారు రైతుల ఆత్మహత్య, ఆంధ్రప్రదేశ్ లో మత్స్య పరిశ్రమ తదితర పరిశోధన అంశాలపై రెండు రోజుల జాతీయ సదస్సు మొత్తం 100 కు పైగా పరిశోధన పత్రాలు వచ్చాయన్నారు.